
www.vishalabharati.com
epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
28.06.2024
సంపుటి:2 సంచిక:254

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక



## నేడు టెన్త్ సప్లిమెంటరీ ఫలితాలు

- మధ్యాహ్నం 3 గంటలకు ముహూర్తం

# కేసీఆర్‌ను గద్దె దించాను..

- చిరకాల ధ్యేయం నెరవేరింది
- గుంట నక్కలకు బుద్ధి చెప్పాను
- జీవన్ రెడ్డికి అధిష్టానం హామీ
- ఏకకాలంలో రుణమాఫీ అమలు
- కొత్త పీసీసీ చీఫ్‌తో పనిచేస్తా
- అన్ని శాఖలకు మంత్రులు ఉన్నరు
- తెలంగాణ పునర్నిర్మాణంపైనే దృష్టి
- రాజకీయ ప్రేరేపిత కేసు ఒక్కటీ పెట్టలేదు
- ఫిరాయింపులను ప్రోత్సహించిందే కేసీఆర్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ:**

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ చేరికతో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అలకబూనిన విషయం తెలిసిందే. అయితే తాజాగా జీవన్ రెడ్డి అంశంతో పాటు పీసీసీ చీఫ్ నియామకంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విషయంలో పార్టీకి నష్టం జరగాలని గుంట నక్కలు ఎదురుచూశాయని అన్నారు. కొత్త పీసీసీ చీఫ్‌ను నియమించాలని హై కమాండ్‌కు చెప్పినట్లు స్పష్టం చేశారు. మూడేళ్ల తన పదవి కాలం ముగిసిందన్నారు. సమర్థవంతమైన నాయకుడికి పార్టీ బాధ్యతలు అప్పగించాలన్నారు. అభివృద్ధి పనుల కోసం మంత్రులు కేంద్ర మంత్రులను కలుస్తున్నారని క్లారిటీ ఇచ్చారు. జీవన్ రెడ్డి అనుభవాలను పార్టీ వినియోగించుకుంటుందన్నారు. జీవన్ రెడ్డి చర్యల వల్ల కాంగ్రెస్‌కు నష్టం జరగాలని చూశారన్నారు. కాంగ్రెస్ పట్ల జీవన్ రెడ్డికి ఉన్న నిబద్ధత వారికి అర్థం కాదని పరోక్షంగా బీఆర్ఎస్‌పై మండిపడ్డారు. పలు శాఖలకు మంత్రులు లేరని ఆరోపిస్తున్నారని.. రాష్ట్రంలోని అన్ని శాఖలకు మంత్రులు ఉన్నారని స్పష్టం చేశారు. విద్యాశాఖ తన వద్దే ఉందన్నారు. ఇతర రాష్ట్రాల కంటే ఇక్కడి మంత్రులు మెరుగ్గా ఉన్నారో లేదో చూడాలని హితవు పలికారు.

**బీఆర్ఎస్‌ను జీరో చేశాం**

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను గద్దె దించడమే తన చిరకాల ధ్యేయమని, ముఖ్యమంత్రి కావాలన్న ఆకాంక్ష నెరవేరిందని రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం తన దృష్టి తెలంగాణ

..మిగతా 2 లో

### ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం

జీవన్ రెడ్డి హైకమాండ్ హామీ ఇచ్చిందన్నారు. జీవన్ రెడ్డి సలహాలు తీసుకుంటామన్నారు. ఏకకాలంలో రుణమాఫీ అమలుకు ప్రయత్నిస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. విద్యుత్‌పై విచారణ కమిషన్‌ను తాము ప్రతిపాదించలేదన్నారు. మంత్రి వర్గంపై ఎలాంటి చర్చ జరగలేదన్నారు. ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేయొద్దన్నారు. ఆరు గ్యారంటీలను తప్పకుండా పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. జగిత్యాల అభివృద్ధి కోసమే ఎమ్మెల్యే సంజయ్ కాంగ్రెస్‌లో చేరారన్నారు. తెలంగాణలో ఏ శాఖలు ఖాళీగా లేవన్నారు. అన్ని శాఖలకు సమర్థవంతమైన మంత్రులు ఉన్నారన్నారు. ఏపీ, తెలంగాణ వివాదాల గురించి స్పందిస్తూ.. ఇరు రాష్ట్రాల మధ్య సమస్యలు ఉంటే సామరస్యంగా పరిష్కరించుకుంటామన్నారు.



# అసదుద్దీన్ ఇంటిపై దాడి

- ఢిల్లీలోని తన ఇంటిపై రాళ్లతో దాడి
- ఇంటి కిటికీలు పగిలిపోయాయని ఒవైసీ ఫిర్యాదు
- సీసీటీవీ దృశ్యాల ఆధారంగా దర్యాప్తు
- నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ఇది నాల్గవసారి అంటూ ట్వీట్

**విశాలభారతి,న్యూఢిల్లీ :**

హైదరాబాద్ ఎంపీ, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఇంటిపై దాడి జరిగింది. ఢిల్లీలోని ఒవైసీ ఇంటిపై కొందరు గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. గురువారం సాయంత్రం 5.30 గంటల ప్రాంతంలో దుండగులు ఈ ఘటనకు పాల్పడ్డారు. రాజస్థాన్ పర్యటనలో ఉన్న ఆయన.. ఢిల్లీలోని తన ఇంటిపై దుండగులు రాళ్లతో దాడి చేశారు. దీంతో ఒవైసీ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. దాడిలో తన ఇంటి కిటికీలు పగిలిపోయాయని ఒవైసీ పోలీసులకు తెలిపారు. దుండగుల రాళ్ల దాడిలో ఇంటి చుట్టూ రాళ్లు పడి ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎంపీ అసదుద్దీన్ ఇంటిపై రాళ్ల దాడి..ఇది తొలిసారి కాదు. నాలుగోసారి కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఢిల్లీలోని ఎంపీ అసదుద్దీన్

..మిగతా 2 లో



# కిషన్ రెడ్డికి దత్తన్న సన్మానం

- హరియాణా భవన్ లో విందు ఏర్పాటు..
- ఏపీ మంత్రికి కూడా ఆహ్వానం

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

కేంద్రం కేబినెట్ లో తెలుగు రాష్ట్రాల నుంచి నూతనంగా కేంద్ర మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన కిషన్ రెడ్డి, కింజారపు రామ్మోహన్ నాయుడు, భూపతిరాజు శ్రీనివాస వర్మను హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ సన్మానించారు. న్యూఢిల్లీ హరియాణా భవన్ లో గురువారం వారిని సన్మానించారు. అనంతరం వారికి జ్ఞాపిక అందజేశారు. అనంతరం వారికి విందు ఏర్పాటుచేశారు.

# ఎన్నో పదవులను త్యాగం చేసిన చరిత్ర మనది

## సీఎం పదవి అనేది పెద్ద విషయం కాదు

- పదేండ్ల అద్భుతమైన ప్రగతిని సాధించుకున్నాం
- పాలిచ్చే బర్రెను వొదిలి దున్నపోతును తెచ్చుకున్నట్టు అయింది
- మాజీ సీఎం కేసీఆర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణ సాధన అనే మహోన్నత లక్ష్యాన్ని సాధించిన.. అంతటి ఉదాత్తమైన లక్ష్యం కోసం ఎన్నో పదవులను త్యాగం చేసిన చరిత్ర మనది. తెలంగాణ సాధించిన ఘనత కన్నా నాకు సీఎం పదవి అనేది పెద్ద విషయం కాదు అని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పునరుద్ఘటించారు. తనను కలిసేందుకు ఎర్రవెల్లి నివాసానికి వందలాదిగా తరలివచ్చిన ప్రజలనుద్దేశించి కేసీఆర్ ప్రసంగించారు. "తెలంగాణ సాధించేనాటికి మనది సమైక్యపాలనలో దిక్కు మొక్కు లేని పరిస్థితి. సాగునీరు తాగునీరు కరెంటు వంటి అనేక కీలక వసతులను కల్పించుకున్నాం. తీర్చిదిద్దుకున్నాం. పదేండ్ల అనతికాలంలోనే తెలంగాణలో అద్భుతమైన ప్రగతిని సాధించుకున్నాం. ఇటువంటి కీలక సమయంలో వచ్చిన ఎన్నికల్లో ప్రజలు ఊహించని తీర్పునిచ్చారు. కొన్ని కొన్ని సార్లు ఇట్లాంటి తమాషాలు జరుగుతుంటాయని చరిత్రలోకి వెళితే అర్థమౌద్ది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అలవిగాని హామీలను నమ్మి ప్రజలు అనూహ్యంగా మోసపోయారు. "పాలిచ్చే బర్రెను వొదిలి దున్నపోతును తెచ్చుకున్నట్టు అయింది" అని పల్లెల్లో ప్రజలు బాధపడుతున్నారు" అని కేసీఆర్ వివరించారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగించిన అనేక పథకాలు తమకు అందట్లేవని ప్రజలు ఆందోళన చెందుతున్నారని కేసీఆర్ అన్నారు. సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్, రైతు బంధు అందట్లేవన్నారు. తాగునీరు, సాగునీరు, విద్యుత్ సరఫరా సరిగా లేదన్నారు. ఇవన్నీ ప్రజల మనసుల్లో రికార్డ్ అవుతున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కష్టపడి దరికి తెచ్చిన తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పాలనలో దారి తప్పిందని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. అయినా ఎటువంటి ఆందోళన చెందవద్దని కార్యకర్తలకు కేసీఆర్ భరోసా ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలన రోజు రోజుకు దిగజారుతున్నదన్నారు. ప్రభుత్వాన్ని



..మిగతా 2 లో



# పిన్నెల్లికి 14 రోజుల రిమాండ్

- నెల్లూరు సబ్ జైలుకు తరలింపు

**విశాలభారతి,ఆంధ్రప్రదేశ్:** ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజు ఈవీఎం ధ్వంసంతో పాటు, అల్లర్ల కేసులో అరెస్టు అయిన మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి ముందు ఆయనను బుధవారం రాత్రి ప్రవేశ పెట్టారు. ఈవీఎం ధ్వంసం సహా ఓటర్లను భయపెట్టిన నాలుగు కేసుల్లో న్యాయమూర్తి విచారణ చేపట్టారు. రెండు కేసుల్లో పిన్నెల్లికి బెయిల్ మంజూరు కాగా, మరో రెండు కేసుల్లో రిమాండ్

..మిగతా 2 లో



# సీతారామ ప్రాజెక్ట్ ట్రయల్ రన్ సక్సెస్

## ఇదే నా చివరి కోరిక:తుమ్మల నాగేశ్వరరావు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సీతారామ ప్రాజెక్టు మోటార్ల ట్రయల్ రన్ విజయవంతమైంది. అశ్వాపురం మండలం బి.జి కొత్తూరు వద్ద నిన్న అర్ధరాత్రి 12 గంటల సమయంలో సీతారామ ప్రాజెక్టు ఫేస్1 పంప్ హౌస్ మోటార్ ను ఆన్ చేసి దిగువన ఉన్న కాలువలోకి నీటిని విడుదల చేశారు. ఈ ట్రయల్ రన్ ను నీటి పారుదల శాఖ అధికారులు విజయవంతంగా నిర్వహించారు. ఈ ప్రాజెక్టుతో 10లక్షల ఎకరాలకు సాగునీరు అందించనున్నారు. ఈ ఏడాదే వైరా ప్రాజెక్టు వరకు నీళ్లు

..మిగతా 2 లో



# రెండు జాతీయ పార్టీలు బీఆర్ఎస్‌ను టార్గెట్ చేశాయి

- సీఎం గాలి మాటలు మాట్లాడటం సరికాదు
- మల్కాజిగిరిలో బీజేపీ ఎలా గెలిచింది
- మంత్రి హరీశ్ రావు

..మిగతా 2 లో

# కౌన్ బనేగా పీసీసీ నయా చీఫ్..?


- అధిష్టానం స్పెషల్ ఫోకస్
- కేసి వేణుగోపాల్ నివాసంలో నేతలు భేటీ
- మంత్రివర్గ విస్తరణపై సమాలోచనలు
- కీలక నేతకు పీసీసీ బాధ్యతలు



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణ పీసీసీకి కొత్త అధ్యక్షుడితోపాటు రేవంత్ రెడ్డి కేబినెట్ విస్తరణలో భాగంగా మంత్రి పదవులు ఎవరెవరికి కేటాయించాలనే అంశంపై పార్టీ అధిష్టానం సమాలోచనలు జరుపుతుంది. అందులోభాగంగా న్యూఢిల్లీలో ఏఐసిసి జనరల్ సెక్రటరీ కేసి వేణుగోపాల్ నివాసంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలు గురువారం రాత్రి సమావేశమయ్యారు. ఈ కీలక భేటీలో కేసీ వేణుగోపాల్‌తోపాటు తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి , మధుయాష్కి గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఆ క్రమంలో పీసీసీ అధ్యక్షుడి అంశంపై కేసి వేణుగోపాల్‌తో తెలంగాణ నేతలు చర్చిస్తున్నారు.

గతేడాది చివరిలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ఓటరు.. కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువు తీరింది. అయితే ముఖ్యమంత్రిగానే కాకుండా.. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి పదవి నేటితో అంటే.. జూన్ 27వ తేదీతో ముగుస్తుంది. రాష్ట్రంలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. వాటిని దృష్టిలో పెట్టుకొని కీలక నేతకు పీసీసీ అధ్యక్షుడిగా నియమించాలని అధిష్టానం భావిస్తున్నట్లు సమాచారం. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి ఆషాడం మాసం వచ్చే లోపు తన మంత్రివర్గాన్ని విస్తరించే ప్రయత్నంలో ఉన్నారని తెలుస్తుంది. దీంతో కొత్తగా మంత్రి పదవులు ఎవరికి ఇవ్వాలి... అందులోభాగంగా పార్టీకి వారు చేసిన సేవలు, సామాజిక సమీకరణాలు, ప్రాంతాలు తదితర అంశాలను సైతం పరిగణలోకి తీసుకోనున్నారని తెలుస్తుంది. నాలుగు నుంచి ఆరుగురికి కొత్తగా మంత్రి పదవులు వరించే అవకాశముందని పార్టీలో ప్రచారం జరుగుతోంది.



# నేడు టెన్త్ సప్లిమెంటరీ ఫలితాలు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

పదో తరగతి సప్లిమెంటరీ ఫలితాలను శుక్రవారం విడుదల చేయనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు ఈ రిజల్ట్స్ రిలీజ్ చేయనున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు www.bse.telangana.gov.in వెబ్ సైట్ లో చూసుకోవచ్చని సూచించారు. ఇదిలా ఉండగా టెన్త్ లో ఫెయిలయిన విద్యార్థులకు ఈనెల 3 నుంచి 13వ తేదీ వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించారు. కాగా ఫలితాలు శుక్రవారం రిలీజ్ చేయనున్నారు.


# కేసీఆర్‌ను గద్దె దించాను..

**మొదటిపేజీ తరువాయి**

పునర్నిర్మాణంపైనే ఉందని పేర్కొన్నారు. తాను ప్రతీకార రాజకీయాలకు పాల్పడబోనని హామీ ఇచ్చారు. లోక్‌సభలో బీఆర్‌ఎస్‌ను జీరో చేశామని, పార్టీని రద్దు చేయాలనే తన కోరిక నెరవేరిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో సజావుగా ఎన్నికలు నిర్వహించామని.. ఏపీలో 4050 మంది అధికారులను తొలగించాల్సి వచ్చిందన్నారు. ఎన్నికల నిర్వహణపై కేంద్రం కూడా ఆరోపణలు చేయలేదన్నారు. ఎన్నికల నిర్వహణపై రాజకీయ ప్రత్యర్థులు ఆరోపణలు చేయలేకపోయారన్నారు. రాష్ట్రంలో రాజకీయ ప్రేరేపిత కేసు ఒక్కటీ పెట్టలేదని సీఎం క్లారిటీ ఇచ్చారు. ప్రభుత్వాన్ని పడగొట్టాలనుకోవడమే కేసీఆర్ భావదారిద్ర్యం అని సీరియస్ అయ్యారు. కేసీఆర్‌కు ఇప్పటికీ కనువిప్పు కలగలేదన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాలకు కేసీఆర్‌ను ఆహ్వానించామన్నారు. రాష్ట్రావతరణ దినోత్సవంలో మాట్లాడే అవకాశం ఇవ్వలేదని ఆరోపిస్తున్నారని మండిపడ్డారు. ఫిరాయింపులను ప్రోత్సహించిందే కేసీఆర్ అన్నారు. గతంలో 61 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కేసీఆర్ లాక్కున్నారని గుర్తు చేశారు. ఫిరాయింపులను ప్రోత్సహించినందుకు కేసీఆర్ ముక్కు నేలకు రాయాలని డిమాండ్ చేశారు.

**పనిచేయడమే నా బాధ్యత**

టీపీసీసీ అధ్యక్షుడి నియామకంపై నాకంటూ ప్రత్యేక ఛాయిస్ ఏది లేదని క్లారిటీ ఇచ్చారు. అధిష్టానం ఎవరిని నియమించినా వారితో కలిసి పనిచేయడమే నా బాధ్యత అని రేవంత్ తేల్చి చెప్పారు. నా పదవి కాలంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని గుర్తు చేస్తూ సంతోషం వ్యక్తం చేశారు.



ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో గతానికంటే మంచి పనితీరు కనబరిచామని అన్నారు. రేవంత్ రెడ్డి టీపీసీసీ చీఫ్ పదవి కాలం ముగియడంతో నెక్స్ట్ తెలంగాణ కాంగ్రెస్ బాస్ ఎవరు అవుతారని స్టేట్ పాలిటిక్స్‌లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ పూర్తిగా ధ్వంసమైందని, తెలంగాణను పునర్ నిర్మించడమే ఇప్పుడు నా ముందున్న ఏకైక లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి మనసులో మాట బయటపెట్టారు. కాగా, గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 64 సీట్లతో స్పష్టమైన విజయం సాధించిన విషయం తెలిసిందే. టీపీసీసీ చీఫ్‌గా ఉన్న రేవంత్ రెడ్డి.. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులను ధీటుగా ఎదుర్కొని పదేళ్ల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ పవర్‌లోకి రావడంలో విశేషంగా కృషి చేసిన రేవంత్ రెడ్డి కష్టాన్ని గుర్తించిన పార్టీ హైకమాండ్ సీఎం పదవి ఇచ్చి సముచిత గౌరవం ఇచ్చింది.



# అసదుద్దీన్ ఇంటిపై దాడి

**మొదటిపేజీ తరువాయి**

ఇంటిపై దుండగులు మూడుసార్లు దాడి చేశారు. ఇలాంటి దాడులు 2014 నుంచి ఇప్పటివరకు తన ఇంటిపై నాలుగు సార్లు దాడి జరిగిందని ఒవైసీ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో ఈ ఘటనకు పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని ఒవైసీ పోలీసులను కోరారు. అయితే.. సమాచారం అందుకున్న ఢిల్లీ అదనపు డీసీపీ నేతృత్వంలోని పోలీసుల బృందం ఆయన నివాసానికి వెళ్లి వేగంగా దర్యాప్తు చేశారు. అయితే అక్కడే సీసీటీవీ దృశ్యాల ఆధారంగా నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.ఈ ఏడాది చివర్లో రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. అందుకే అసదుద్దీన్ ఒవైసీ రాజస్థాన్‌లో పర్యటిస్తున్నారు. అక్కడ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. ఇంతలోనే ఢిల్లీలోని తన నివాసంపై రాళ్లదాడి జరగడం తీవ్ర కలకలం రేపింది. ఇలా నాల్గవ సారి జరగడంతో ఎంఐఎం అధినేత సీరియస్ అయ్యారు. తన ఇంటిని కొందరు టార్గెట్ చేసి మాటి మాటికి ఇలా దాడులు చేయడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరొకసారి ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని పోలీసులను కోరారు. ఇటువంటి ఘాతుకానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఎన్నో పదవులను త్యాగం చేసిన చరిత్ర మనది

**మొదటిపేజీ తరువాయి**

ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ నిచ్చెన మెట్లు ఎక్కేది పోయి మొదటి దశలోనే మెట్లు దిగ జారుకుంటూ వస్తున్నదని విశ్లేశించారు. పార్టీ అనేది నాయకులను సృష్టిస్తదని, నాయకులు పార్టీలోకి వచ్చి పోతుంటారని కొంతమంది నాయకులు పార్టీని వీడినంత మాత్రాన పార్టీకి ఎటువంటి తేడా రాదని కేసీఆర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీకి బుల్లెట్ల వంటి కార్యకర్తలున్నారని, వారినే నాయకులుగా తీర్చిదిద్దుకుందామని సందర్భకుల చప్పట్లు నడుమ ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీ బీ ఫాం ఇచ్చి అవకాశమిస్తే ఎవరైనా సిపాయిలుగా తయారౌతారని కేసీఆర్ తెలిపారు.

ప్రజల్లో చైతన్యం వచ్చి తమకు కాంగ్రెస్ ద్వారా జరిగిన మోసాన్ని గుర్తించి తిరిగి బీఆర్ఎస్‌ను ఆదరిస్తారని అప్పటిదాకా ఓపికతో ప్రజా సమస్యలపైన దృష్టి సారించాలని, పట్టుదలతో ప్రజల నడుమనే జీవించాలని కార్యకర్తలకు అధినేత పిలునిచ్చారు.

గురువారం ఆర్మూర్,హుజూరాబాద్ నియోజక వర్గాలకు చెందిన నేతలు కార్యకర్తలు వందలాదిగా ఎర్రవెల్లి లోని కేసీఆర్ నివాసానికి తరలివచ్చారు. తనను కలిసేందుకు వచ్చిన ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వారితో కేసీఆర్ ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు జహంగీర్, దుండిగల రాజేందర్, చైర్మన్లు, సర్పంచులు, తదితర ముఖ్యనేతలు పాల్గొన్నారు

# రెండు జాతీయ పార్టీలు బీఆర్ఎస్ ను టార్గెట్ చేశాయి

- సిఎం గాలి మాటలు మాట్లాడటం సరికాదు
- మల్కాజిగిరిలో బీజేపీ ఎలా గెలిచింది
- మంత్రి హరీశ్ రావు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు అయ్యాయని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించడం విడ్డూరమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్రావు అన్నారు. మెదక్లో బీజేపీను బీఆర్ఎస్ గెలిపించిందని ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి గాలి మాటలు మాట్లాడటం సరికాదన్నారు. మెదక్ పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో మూడు చోట్ల బీఆర్ఎస్ మెజారిటీ సాధించిందని పేర్కొన్నారు. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు సొంత నియోజకవర్గం దుబ్బాకలో కూడా బీఆర్ఎస్ మెజారిటీ సాధించిందని తెలిపారు. సోషల్ మీడియా వేదిక ఎక్స్ ద్వారా కాంగ్రెస్, రేవంత్ రెడ్డిపై విమర్శలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత గ్రామం కొండారెడ్డిపల్లిలో బీజేపీకి మెజారిటీ వచ్చిందని, ఆయన అక్కడ బీజేపీకి కాంగ్రెస్ ఓట్లు మళ్లించారా అని హరీశ్రావు ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన మహబూబ్నగర్లో బీజేపీ ఎలా గెలిచిందని అన్నారు. అక్కడి ఏడుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీజేపీను గెలిపించారా అని అడిగారు. కొడంగల్లో రేవంత్ రెడ్డికి వచ్చిన 32 వేల మెజారిటీ పార్లమెంటు ఎన్నికల్లో 21 వేలకు తగ్గిందని చెప్పారు. ఇలా అయితే మిగతా ఓట్లను రేవంత్ రెడ్డి బీజేపీకి వేయించారా అని మాజీ మంత్రి హరీశ్రావు ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహించిన మల్కాజిగిరిలో బీజేపీ భారీ మెజారిటీతో ఎలా గెలిచిందని హరీశ్రావు కాంగ్రెస్ను అడిగారు. ఈ రెండు చోట్ల బీజేపీని కాంగ్రెస్ గెలిపించిందా అని ప్రశ్నించారు. బీజేపీ పంచన చేరింది, మోదీ శరణు చొచ్చింది రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. కాంగ్రెస్లో ఉండి బీజేపీ ఎజెండా అమలు చేస్తున్నారని దుయ్యబట్టారు. నిండు సభలో మోదీని పెద్దన్న అని సంబోధించారని అన్నారు. మోదీ, రేవంత్ రెడ్డి కుమ్మక్కై సింగరేణిని ప్రైవేటు పరం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. విభజన హామీలపై మోదీ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డి గట్టిగా నిలదీయడం లేదని ఆక్షేపించారు. రెండు జాతీయ పార్టీలు కలిసి ప్రాంతీయ శక్తి అయిన బీఆర్ఎస్ను టార్గెట్ చేశాయన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటయ్యాయని రేవంత్ రెడ్డి చెప్పడం సిగ్గుచేటని హరీశ్రావు మండిపడ్డారు.





# సీతారామ ప్రాజెక్ట్ ట్రయల్ రన్ సక్సెస్

**మొదటిపేజీ తరువాయి**

అందించేందుకు కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ ప్రాజెక్ట్ ను కేసీఆర్ ప్రభుత్వం హయాంలో ప్రారంభించినా, శంకుస్థాపన జరిగి ఏడేళ్ళు అయినా ప్రాజెక్ట్ పూర్తి కాలేదు. దీంతో ప్రస్తుత ప్రభుత్వంలో కూడా మంత్రిగా అవకాశం దక్కించుకున్న తుమ్మల.. సీతారామ ప్రాజెక్ట్ పై ఫోకస్ పెట్టి గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయాలనే సంకల్పంతో పనులు చేయిస్తున్నారు.

**ఇది మాట వినే ప్రభుత్వం**

ట్రయల్ రన్ ను చూసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ట్రయల్ రన్ విజయవంతమైనందుకు ఆనందం వ్యక్తం చేశారు. గోదావరి పరవళ్ళు తొక్కటంతో పట్టరాని సంతోషం వ్యక్తం చేశారు. అక్కడ భూమాతకు నమస్కరించి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాలను పారించటం తన చివరి కోరిక అన్నారు. ఖమ్మం రైతులు కూడా గోదావరి జిల్లాల రైతుల మాదిరిగా సాగు చెయ్యాలని ఖమ్మం సస్యశ్యామలం కావాలన్నదే తన కోరిక అన్నారు. రాష్ట్రం కోసం పాలనలో ఎవరు ఏ సలహా ఇచ్చినా తీసుకుంటామన్నారు. గత 10రోజులుగా ట్రయల్ రన్ ప్రక్రియ పనుల్లో నిమగ్నమై విజయవంతంగా నీటిని విడుదల చేసినందుకు నీటిపారుల శాఖ అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. గత ప్రభుత్వం మీ మాట వినలేదని, ఇప్పుడు మీ మాట వినే ప్రభుత్వం వచ్చిందన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సీతారామ ప్రాజెక్టు మోటార్ల ట్రయల్ రన్ విజయవంతమైంది. అశ్వాపురం మండలం బి.జి కొత్తూరు వద్ద నిన్న అర్ధరాత్రి 12 గంటల సమయంలో సీతారామ ప్రాజెక్టు ఫేస్ 1 పంప్ హౌస్ మోటార్ ను ఆన్ చేసి దిగువన ఉన్న కాలువలోకి నీటిని విడుదల చేశారు. ఈ ట్రయల్ రన్ ను నీటి పారుదల శాఖ అధికారులు విజయవంతంగా నిర్వహించారు. గత ప్రభుత్వం మీ మాట వినలేదని, ఇప్పుడు మీ మాట వినే ప్రభుత్వం వచ్చిందన్నారు.



# జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి

- గురుకులాల్లో స్పెషల్ కోటా ఇవ్వాలి
- ప్రభుత్వం వెంటనే సర్క్యులర్ జారీ చేయాలి
- విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బీ బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పిల్లి రాంచందర్, బీ రాజశేఖర్, కార్యదర్శులు బీ జగదీశ్వర్, గంద్ర నవీన్, రాష్ట్ర కమిటీ సభ్యులు అరుణ్ కుమార్, ఎం రమేష్ తదితరులు గురువారం డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ను కలిసి వినతి పత్రం సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఇటు ప్రభుత్వానికి, అటు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారని, ప్రభుత్వ కార్యక్రమాలను, పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేది.. క్షేత్రస్థాయిలో సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసేది జర్నలిస్టులే అని పేర్కొన్నారు. ప్రభుత్వం, ప్రజలతో ఉంటూ సర్వీస్ చేస్తున్న వారి జాబితాలో జర్నలిస్టులు ప్రధానంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్ర, కేంద్రంతో పాటు జిల్లా, మండల కేంద్రాల్లో పనిచేసే జర్నలిస్టులకు అత్యంత తక్కువ జీతాలు ఉంటాయని, ఆర్థిక సమస్యలతో జీవనం సాగిస్తున్నారని ఫెడరేషన్ నేతలు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున గురుకులాలను ఏర్పాటు చేసి, నాణ్యమైన విద్యను అందిస్తోందని, అయితే తమ జర్నలిస్టుల పిల్లలకు ఈ గురుకులాల్లో ప్రత్యేక కోటా కింద అడ్మిషన్లు కల్పించాలని విజ్ఞప్తిచేశారు. అదే సమయంలో రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో చదువుకునే జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ ఇప్పించేలా ప్రభుత్వం నుంచి సర్క్యులర్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుని ప్రభుత్వం తరపున తమవంతు సహకారం అందించాలని, జర్నలిస్టుల సంక్షేమం కోసం మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలని సంఘం నాయకులు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిని కోరారు. గురుకుల విద్యా సంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు ప్రత్యేక కోటా ద్వారా సీట్లు కేటాయించాలని కోరారు. వీటిపై ఆయన సానుకూలంగా స్పందించినట్లు సంఘం సభ్యులు తెలిపారు.

# పిన్నెల్లికి 14 రోజుల రిమాండ్

**మొదటిపేజీ తరువాయి**

విధించారు. పిన్నెల్లిని నెల్లూరు జైలుకు తరలించాలని న్యాయమూర్తి ఆదేశించడంతో పటిష్ఠ భద్రత మధ్య ఆయన్ను తీసుకెళ్లారు. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సందర్భంగా వైఎస్సార్సీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్వాయిగేట్ పోలింగ్ కేంద్రంలోకి వెళ్లి ఈవీఎం ధ్వంసం చేయడంతో పాటు, అడ్డుకోబోయిన తెలుగు దేశం ఏజెంట్‌పై దాడి చేశారు. అనంతరం పోలింగ్ కేంద్రం వెలుపల మరో మహిళపైనా దాడికి యత్నించారు. పోలింగ్ ముగిసిన తర్వాత రోజు అనుచరులతో కలిసి కారంపూడిలో విధ్వంసానికి పాల్పడమేగాక, అడ్డుకోబోయిన సీఐ పైనా దాడి చేసి గాయపరిచారు. ఈ ఘటనలకు సంబంధించి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులతోపాటు అనుచరులపైనా కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల్లో ఇన్నాళ్లు అరెస్ట్ కాకుండా హైకోర్టు నుంచి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మధ్యంతర ఉత్తర్వులు తెచ్చుకోగా, ఇప్పటికీ మూడుసార్లు వాటిని పొడిగించారు. ఈ వెసులుబాటు గడువు ముగియడంతోపాటు ఆయన ముందస్తు బెయిల్ కోసం దాఖలు చేసిన పిటిషన్లను హైకోర్టు బుధవారం కొట్టివేసింది. దీంతో నరసరావుపేట మండలం రావిపాడు పరిధిలోని విల్లాలో ఉన్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసి పటిష్ఠ బందోబస్తు మధ్య మాచర్ల కోర్టుకు తరలించారు. ఇరువైపుల వాదనల విన్న న్యాయమూర్తి



పాల్వాయిగేట్ పోలింగ్ కేంద్రంలో టీడీపీ ఏజెంట్ శేషగిరిరావుపై హత్యాయత్నం కేసు, కారంపూడి సీఐపై దాడి కేసులో రిమాండ్ విధించారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని అరెస్ట్ చేసి మాచర్ల తరలించిన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. అటు పిన్నెల్లి అరెస్ట్‌తో మాచర్లలో తెలుగుదేశం నేతలు బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. కోర్టు వద్దకు పెద్దఎత్తున చేరుకున్న తెలుగుదేశం కార్యకర్తలు పిన్నెల్లికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పోలీసు వాహనంలో నుంచి కోర్టుకు తరలిస్తున్న తరుణంలో ఆయనకు ఎదురు నిలిచిన ఓ తెలుగుదేశం కార్యకర్తపై పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దాడి చేశారు. ఆయన కడుపులో చేతితో గట్టిగా గుద్దారు

## పొంగులేటి తనయుడి వాచ్‌ల స్మగ్లింగ్ కేసులో

# చెన్నై కస్టమ్స్ తనిఖీలు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తనయుడు హర్షారెడ్డి బ్రాండెడ్ వాచులకు స్మగ్లింగ్ కేసులో గురువారం కీలక పరిణామం చోటు చేసుకున్నది. చెన్నైకి చెందిన కస్టమ్స్ అధికారులు హైదరాబాద్‌లోని మూడు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. దాదాపు ఆరుగంటల పాటు తనిఖీలు చేపట్టిన అధికారులు పలు విలువైన పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. మంత్రి తనయుడు హర్షారెడ్డి రూ.1.7కోట్ల విలువ వాచీల స్మగ్లింగ్‌లో పేరు బయటకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ఫిబ్రవరి 5న చెన్నై ఎయిర్‌పోర్టులో కస్టమ్స్ అధికారులు రెండు ఖరీదైన వాచీలను స్వాధీనం చేసుకున్నారు. వాచీలను మహ్మద్ ఫహెర్దీన్ ముబీన్ అనే వ్యక్తి హాంకాంగ్ నుంచి సింగపూర్ మీదుగా భారత్‌లోకి తీసుకువచ్చినట్లు ప్రాథమిక విచారణలో గుర్తించారు.రెండు వాచీలు పాటెక్ ఫిలిప్ 5740, బ్రెగ్యుట్ 2759 గుర్తించగా.. పాటెక్ ఫిలిప్ వాచ్ కంపెనీకి భారత్‌లో డీలర్లు లేరు. ఇక బ్రెగ్యుట్ కంపెనీ వాచీలు మార్కెట్‌లో స్టాక్ లేదు. వాచీలను పరిశీలించిన అధికారులు ధరను చూసి ఖంగుతిన్నారు. వాచీలను తరలిస్తున్న ముబీన్‌ను అరెస్టు చేసి విచారించారు. సదరు వ్యక్తి నవీన్ అనే వ్యక్తి కోసం వాటిని తీసుకువచ్చానని చెప్పాడు. దాంతో నవీన్‌ను విచారించగా.. పొంగులేటి తనయుడు హర్షారెడ్డి పేరు బయటపడింది. హర్షారెడ్డి కోసం నవీన్ కుమార్ మధ్యవర్తిగా ఉండి.. ఆయా వాచీలను తెప్పిస్తున్నట్లుగా అధికారులు అనుమానం వ్యక్తం చేశారు. అయితే, హవాలా మార్గంలో వాచీల డబ్బులను చెల్లించినట్లుగా



కస్టమ్స్ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే, వాచీల కొనుగోలుకు యునైటెడ్ స్టేట్స్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ది ట్రెజరీ (USDT)కి చెందిన టెథర్ వంటి క్రిప్టో కరెన్సీ ఆధారంగా కొంత, హవాలా రూపంలో మరికొంత చెల్లించినట్లు తేలిందని కస్టమ్స్ వర్గాలు ధ్రువీకరించాయి. ఈ కేసులో హర్షారెడ్డికి కస్టమ్స్ అధికారులు గతంలోనే నోటీసులు జారీ చేశారు. ఏప్రిల్ 4న విచారణకు రావాల్సిందిగా సమన్లు జారీ చేశారు. అదే నెల 3న కస్టమ్స్ అధికారులకు లిఖితపూర్వక సమాధానం ఇస్తూ.. తాను డెంగీ ఫీవర్‌తో బాధపడుతున్నానంటూ సమాధానం ఇచ్చారు. ఏప్రిల్ 27 తర్వాత విచారణకు హాజరవుతానని చెప్పాడు. అప్పటి నుంచి విచారణకు హాజరుకాకపోవడంతో అధికారులు హైదరాబాద్‌కు వచ్చారు. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌తో పాటు మూడుప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. సోదాలపై అటు మంత్రి, ఇటు ఆయన తనయుడు స్పందించలేదు. అయితే, కస్టమ్స్ అధికారులకు సహకరించిన హైదరాబాద్ పోలీస్ విభాగానికి చెందిన ఓ కానిస్టేబుల్ పరిణామాన్ని ధ్రువీకరించారు.



# పదవీ విరమణ పొందిన నెలలోనే పింఛను పత్రాలు

- ప్రాంతీయ భవిష్యనిధి కమీషనర్ విశాల్ అగర్వాల్

**పటాన్ చెరు,విశాలభారతి:** పటాన్ చెరు ప్రాంతీయ కార్యాలయం ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ తమ చందాదారులకు, పింఛనుదారులకు చేరువయ్యేటట్లు ప్రతి నెల ప్రయాస్ పథకంలో భాగంగా పదవీవిరమణ పొందిన నెలలోనే చందాదారులకు పింఛను పత్రాలను మంజూరు చేస్తుందని ప్రాంతీయ భవిష్య నిధి కమీషనర్ విశాల్ అగర్వాల్ తెలిపారు. జూన్ నెలలో భాగంగా 30 మందికి పింఛన్లు మంజూరు చేయగా అందులో 11 మందికి పింఛను మంజూరు పత్రాలను గురువారం మదీనగూడ లోని మై హోం జ్యువెల్ అపార్ట్మెంట్ టవర్స్ వెల్ఫేర్ అసోసియషన్ ప్రాంగణంలో నిర్వహించిన నిధి ఆప్కె నికట్ 2.0 కార్యక్రమంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్యాలయ పరిధిలోని వేర్వేరు పరిశ్రమలలో పని చేసి రిటైర్ అయిన చందాదారులు తమ పింఛను మంజూరు పత్రాలను అందుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ప్రాంతీయ భవిష్య నిధి కమిషనరు విశాల్ అగర్వాల్ మాట్లాడుతూ... యాజమాన్యాలు, చందాదారులు తమకు పింఛను దరఖాస్తు ఫారమ్ తో పాటుగా ఇతర సంబంధిత పత్రాలు జతచేసి సకాలంలో అందజేసిన ఎడల వారికి రిటైర్ అయిన నెలలోనే పింఛను మంజూరు పత్రాలను అందజేయడానికి తమ సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఫోర్స్మెంట్ అధికారి ఎన్.కన్నా, సెక్షన్ సూపర్వైజర్ ఎస్.జానకి రామరావు, మై హోం జ్యువెల్ అపార్ట్మెంట్ టవర్స్ వెల్ఫేర్ అసోసియషన్ కోశాధికారి చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

- పురుషోత్తపట్నం ప్రజా ప్రతినిధులు

**భద్రాచలం, విశాలభారతి:** ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, పురుషోత్తపట్నం సర్పంచ్ బుద్ధా ఆదినారాయణ, చేతుల మీద నుంచి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి , విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బాగా చదువుకొని మీ తల్లిదండ్రులకు, మీ సొంత ఊరికి, మంచి పేరు తీసుకురావడమే కాకుండా, మంచి ఉద్యోగాన్ని కూడా సంపాదించి జీవితంలో కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. అంతేకాకుండా తల్లి తండ్రి, తర్వాత గురువు దైవం వీరి పట్ల విద్యార్థులు ఎల్లప్పుడూ గౌరవ మర్యాదలతో నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, పురుషోత్తపట్నం సర్పంచ్ బుద్ధా ఆదినారాయణ, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, బుద్ధా దేవి, వార్డు మెంబర్ బుద్ధాసాగర్, ఉపాధ్యాయులు, బద్ది ప్రసాద్, వెంకటరమణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్సీయూ వైస్ చాన్సలర్‌ని తొలగించాలి

- నిరసన తెలియజేస్తే విద్యార్థుల జీవితాలనే అంతం చేస్తారా?
- మళ్ళీ వెలివేతల పర్వానికి తెర లేపిన యునివర్శిటీ యాజమాన్యం



**మహబూబాబాద్, విశాలభారతి:** బిజేపి కార్యకర్తలగా వ్యవహరిస్తున్న హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ విసి ని తొలగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విసి దిష్టి బొమ్మ ను దగ్ధం చేశారు. మధు మాట్లాడుతూ.. హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ లో వీసీ గెస్ట్ హౌస్ ముందు స్టూడెంట్స్ యూనియన్ హక్కుల కోసం నిరసనతెలియజేసినందుకుగాను, విద్యార్థుల చేత ఎన్నుకోబడ్డ స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్ మరియు మాజీ విద్యార్థి సంఘం నాయకులను, ఎస్ఎఫ్ఐ నాయకులను మొత్తం ఐదుగురిని క్యాంపస్ నుంచి సస్పెండ్ చేస్తున్నట్టుగా యూనివర్శిటీ యాజమాన్యం నిర్ణయం సిగ్గు చేటని అన్నారు. ఈ నిరసన తర్వాత విద్యార్థుల పైన పోలీసు కేసులు పెట్టడమే కాకుండా విద్యార్థులను యూనివర్శిటీ నుంచి వెలివేస్తు సస్పెన్షన్ నిర్ణయం తీసుకుంది అన్నారు. సస్పెన్షన్ కాబడ్డ ఈ ఐదుగురు కూడా చాల నిరుపేద కుటుంబాల నుంచి అట్టడుగు వర్గాల నుంచి వచ్చినవారు అని తెలిపారు. ఈ సస్పెన్షన్ తో వారి చదువులు, స్కాలర్షిప్లు అన్నీ ప్రశ్నార్ధకంలో పడనున్నాయని అన్నారు. ఇదే విశ్వవిద్యాలయం లో ఎనిమిదేళ్ళ కిందట ఏ విధంగా రోహిత్ వేములను ఇదే రకంగా వెలివేసి అతని హత్యకు యూనివర్శిటీ యాజమాన్యం కారణం అయిందో మనకు తెలుసు అన్నారు. యూనివర్శిటీ లో ప్రస్తుత పరిస్థితులు ఇదే విధంగా రావడం యూనివర్శిటీ లో మళ్ళీ పెరుగుతున్న నిరంకుశత్వాన్ని, అణచివేతను ఎలుగెత్తి చాటి చెప్తున్నాయి అన్నారు. ప్రజాస్వామ్యవాదులందరు దీనిని తీవ్రంగా ఖండించి జరగబోయే ఉద్యమానికి మద్దతు తెలపాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గుగులోత్ సూర్య ప్రకాశ్, గందసిరి జ్యోతి బసు, బానోత్ సింహద్రి, గుండ్ల రాకేష్,రాజేష్,మహేష్, నవీన్ పాల్గొన్నారు.



# ఆర్టీసీలో డయల్ యువర్ డీఎం

**మహబూబాబాద్, విశాలభారతి:** ఆర్టీసీ డిపోలో డయల్ యువర్ డి ఎం ప్రోగ్రాం సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు నిర్వహిస్తామని డిపో మేనేజర్ శ్రీ ఎం .శివ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రయాణికులు ఈ క్రింది ఫోన్ నెంబర్ కు ఫోన్ 8500324880 చేసి వారి సలహాలు సూచనలు ఇవ్వగలరని డిపో మేనేజర్ కోరారు.



# బాల్య మిత్రునికి ఆర్థిక సహాయం

**నూతనకల్, విశాలభారతి:** బాల్యమిత్రుని కుటుంబ సభ్యులు అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొందుతుండడంతో చికిత్స కోసం బాల్య మిత్రులు ఆర్థిక సాయం అందజేశారు. నూతనకల్ మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993 94 పదో తరగతి బ్యాచ్ కు చెందిన పెదనెమిల గ్రామానికి చెందిన గడ్డం వీరస్వామి కుటుంబ సభ్యుల చికిత్స కోసం ఆర్థిక ఇబ్బంది పడుతుండడంతో నూతనకల్ మండల కేంద్రానికి చెందిన పూర్వ విద్యార్థి ప్రవాస భారతీయుడు యాస సత్యనారాయణ రెడ్డి అందించే ఆర్థిక సాయం రూ. 10 వేల రూపాయలను పూర్వ విద్యార్థులు వీరస్వామి కి గురువారం అందజేశారు.




# విద్యార్థులపై సస్పెన్షన్ ను ఎత్తివేయాలి

- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వీసీ దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్యాపేట, విశాలభారతి:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో సమస్యల పై ప్రశ్నించిన ఎస్ఎఫ్ఐ యూనిట్ కార్యదర్శి తో పాటు మరో 4 మంది ఎస్ఎఫ్ఐ నాయకులను సస్పెన్షన్ చేసి మరో 5 మంది యూనివర్సిటీ విద్యార్థులకు 10,000 ఫైన్ వేయటాన్ని నిరసిస్తూ జిల్లా కేంద్రంలో స్థానిక 60 ఫీట్ల రోడ్డులో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వీసీ దిష్టిబొమ్మను ఎస్ఎప్ఐ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దని యాకుల శ్రీకాంత్ వర్మ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ఎన్నికల్లో అనేక రకాల యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలను తీసుకొని పోరాడుతున్న ఎస్ఎఫ్ఐకు విద్యార్థులు ప్రతిసారి పట్టం కడుతున్నారని, అన్ని ప్యానెల్స్ లో ఎస్ఎఫ్ఐ విజయకేతనం ఎగరవేస్తుందన్నారు. విద్యార్థుల మన్ననలు పొందిన ఎస్ఎఫ్ఐ నాయకులు యూనివర్సిటీ పలు సమస్యలపై స్పందిస్తే వీసి మరియు పాలకవర్గం కక్ష కట్టి విద్యార్థి నాయకుల పై మరియు విద్యార్థులపై అక్రమ కేసులు మోపి విద్యార్థుల కు ఫైన్ వేసి సస్పెండ్ చేయడం అప్రజాస్వామీకమన్నారు. తక్షణమే విద్యార్థులపై సస్పెన్షన్ ఎత్తివేయాలి అన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ ఇలాంటి చర్యలకు పూనుకుంటే ప్రతిఘటన తప్పదన్నారు. సస్పెన్షన్ ఎత్తివేయకపోతే దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భానోత్ వినోద్ కుమార్, గిరిజన శక్తి జిల్లా అధ్యక్షుడు దిరావత్ వెంకటేష్ నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వినయ్ తన్వేష్ వంశీకృష్ణ గోపి గౌతమ్ అరుణ్ వరుణ్ సైదులు తదితరులు పాల్గొన్నారు.



# సొంతింటి కల నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

- ధూళిపాళ ధనుంజయ నాయుడు

**పాలకీడు, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి సొంతింటి కలను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడుఅన్నారు. గురువారం ఆయన నేరేడుచర్ల మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి,అసమాన త్యాగాలు చేసి1400 మంది నవ యువ కిశోరాల ప్రాణత్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో ఇంకా రోడ్డుకు ఇరువైపులా గుడిసెలు వేసుకొని బ్రతికే దుస్థితిలోనే ఉండాలా అని, తెలంగాణ వస్తే ప్రతి ఇంటికి ఉద్యోగం వస్తుందని, నిరుపేదలు జీవించేందుకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇస్తామని, ప్రతి నిరుద్యోగి నెలకు మూడు వేల రూపాయల భృతి ఇస్తామని, ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరాల భూమి ఇస్తామని, కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ వ్యవస్థ లేకుండా చేస్తామని, దేవాలయ భూములకు పట్టాలు ఇస్తామని, గత ప్రభుత్వం ప్రజలను మోసగిస్తే చైతన్యవంతమైన తెలంగాణ ప్రజలు ఆ ప్రభుత్వాన్ని గద్దె దింపి నేడు కాంగ్రెస్ కు అధికారం కట్టబెట్టారని ఆరు గ్యారంటీల ఎన్నికల వాగ్దానాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలని ఆయన కోరారు. ఆయన వెంట మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు కొమ్రరాజు వెంకట్, మహిళా సమాఖ్య నాయకురాలు నూతన గంటి నరసమ్మ ఉన్నారు.



# అనుమతి లేని స్కూల్ ని తక్షణమే మూసివేయాలి

- కేశబోయిన మురళీకృష్ణ

**కోదాడ, విశాలభారతి:** పట్టణంలోని న్యూ విజన్ ది నెక్స్ట్ జనరేషన్ స్కూల్ తక్షణమే మూసివేయాలని విద్యార్థి సంఘాలు ధర్నా నిర్వహించారు. తెలంగాణ స్టూడెంట్ అసోసియేషన్ (టిఎస్ఏ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సూర్యాపేట జిల్లా ఇన్చార్జి మురళీకృష్ణ అధ్యక్షతన పలు విద్యార్థి సంఘాలు పాఠశాల ఆవరణంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కేశబోయిన మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎలాంటి అనుమతులు లేకుండా బుక్స్, యూనిఫార్మ్స్ అమ్ముచున్నారు. పాఠశాలలో సిబిఎస్ సిలబస్ బోధిస్తున్నామని విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అత్యధిక ఫీజులు దండుకుంటున్నారని అన్నారు. ఈ పాఠశాలకు సిబిఎస్ సిలబస్ కు అనుమతి లేదని కానీ విద్యార్థుల తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి డబ్బులు దండుకుంటున్నారని అన్నారు. పాఠశాల అనుమతులన్నీ న్యూ విజన్ తో ఉంటాయి కానీ విద్యార్థులకు అమ్మే బుక్స్, టై బెల్టు, యూనిఫామ్ ఇతరత్రా అన్ని ఏకశిలా పాఠశాల పేరు మీద ముద్రించి విద్యార్థులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మేకల వీరబాబు, కాసాని వెంకటేష్, మేకల వీరేష్, పందిటి నవీన్ కుమార్, గుండా రామిరెడ్డి, నమృత్ పాల్గొన్నారు.

# ప్రైవేట్ హాస్పిటల్స్ నాణ్యత ప్రమాణాలు పాటించాలి



**తొర్రూరు, విశాలభారతి:** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి కళావతి భాయి ఆదేశాల మేరకు జిల్లాలోని తొర్రూరు పట్టణంలో తొర్రూరు డిప్యూటీ డిఎంహెచ్ఓ మురళీధర్ నేతృత్వంలో నోదా హాస్పిటల్, సుప్రీత హాస్పిటల్స్ ను, విజయలక్ష్మి క్లినిక్ అండ్ డయాగ్నస్టిక్స్, మాతృశ్రీ డయాగ్నస్టిక్స్ ను తనిఖీ చేశారు. ఇందులో భాగంగా అనుమతి లేని మాతృశ్రీ డయాగ్నస్టిక్స్ ను అనుమతి లేకుండా నడుపుతున్నందుకు గాను నోటీసులు ఇవ్వడం జరుగుతుందని, తెలంగాణ రాష్ట్ర క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం ప్రతి హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు ధరల పట్టికను, డాక్టర్ల వివరాలను ప్రదర్శించాలని, ఫైర్ సేఫ్టీ మెజర్స్ కు సంభందించిన పరికరాలను అమర్చుకోవాలని, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రమాణాలను పాటించాలని లేనియెడల చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష రద్దు చేయాలి



**పాలకుర్తి, విశాలభారతి:** ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీరెడ్డి ఆదేశాలతో నీట్ పరీక్షను రద్దు చేసి మళ్ళీ పరీక్ష పెట్టాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ నీట్ పరీక్ష ను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, జనగామ నియోజకవర్గ అధ్యక్షులు కమలాకర్ యాదవ్, పాలకుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసు హరీష్, తొర్రూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్, కోడకండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుల యాకేష పెద్ద వంగర మండల కాంగ్రెస్ అధ్యక్షులు హరికృష్ణ యువజన కాంగ్రెస్ నాయకులు అభిరామ్ మరియు బనుక ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పిఎసిఎస్ అధ్యక్షులుగా చింతల దామోదర్ రెడ్డి



**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చౌటుప్పల్ అధ్యక్షులుగా నియమితులయ్యారు. సంఘం డైరెక్టర్లుగా గుండెబోయిన రూపమ్మ,దుబ్బాక శశిధర్ రెడ్డి,పబ్బతి వెంకటేశం, దొడ్డి శ్రీశైలం, దేడి బాలరాజు,పానుగోతు సూర వారిని యధాతథంగా నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు తయారు చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ సంఘాన్ని అన్ని రకాలుగా బలోపేతం చేస్తామని ఒక ప్రకటనలో తెలిపారు.




# విద్యాసంస్థల సందర్శించిన ఐటిడిఎ పిఓ చిత్ర మిశ్రా

**మహబూబాబాద్, విశాలభారతి:** యెర్రయ్య , అర్ సివో రాజ్యలక్ష్మి , ఏటిడివో సత్యవతి కలిసి సంయుక్త తనిఖీలో పాల్గొన్నారు. ఆశ్రమ ఉన్నత పాఠశాలలు బాలికలు మహబూబాబాద్, ఏహెచ్ ఎస్ ముత్యాలమ్మగూడెం, గూడూరు మండలం దామరవంచ గిరిజన సంక్షేమం అప్‌గ్రేడ్ చేసిన జూనియర్ కళాశాలలలో తనిఖీ నిర్వహణలో భాగంగా విద్యార్థులతో సంభాషించారు. అందించబడుతున్న ఆహార నాణ్యత ప్రమాణాలను పరిశీలించి బాగున్నాయని ధృవీకరించారు. అలాగే కిచెన్ షెడ్ మరియు డైనింగ్ హాల్ ప్రాంతాలైన తాగునీటి నిర్వహణ సమస్యల కోసం అర్ ఓర్ ప్లాంట్లు పరిశీలించారు. డైనింగ్, కాంప్లెక్స్, టాయిలెట్ సంబంధిత మరమ్మతులు ఏవైనా ఉన్నట్లు అయితే ఎప్పటికప్పుడు పర్యవేక్షించి పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పైకప్పు, తాగునీటి సరఫరా లీకేజీ సమస్యలు ఏవైనా ఉంటే వాటిని త్వరగా రిపేరు చేయించి పిల్లలకి ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న తరగతి గది, డార్మిటరీలలో లైట్లు, ఫ్యాన్లు పరిశీలించారు.



# అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి

- పాఠశాల మరమ్మతుల పనులు పురోగతిలో ఉండాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి విశాల భారతి:** అమ్మ ఆదర్శ పాఠశాలల ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. గురువారం ఐ.డి.ఒ.సి కాన్ఫరెన్స్ హాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతి, విద్యార్థుల ఏకరూప దుస్తుల పంపిణీ మీద ఇంజనీరింగ్, విద్యా శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో 329 పాఠశాలలను ఎంపిక చేసి అమ్మ ఆదర్శ పాఠశాల కింద మౌలిక సదుపాయాలు కల్పించేందుకు పనులు ప్రారంభించి ఇప్పటికే పనులు పూర్తి అయిన వాటికి మండలానికి మూడు చొప్పున ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మరి కొన్ని పాఠశాలల్లో పనులు కొనసాగుతున్న వాటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. పనులు పూర్తి అయిన వాటికి అన్ని డాక్యుమెంట్లతో ఎంబిలు సమర్పించాలని సూచించారు. ఏకరూప దుస్తుల పై సమీక్షిస్తూ విద్యార్థులు అందరికీ ఏకరూప దుస్తులు ఇచ్చేయాలని, పాఠశాలల్లో ఉన్న విద్యార్థుల సంఖ్య ఇప్పటి వరకు ఏకరూప దుస్తులు ఇచ్చినవి, ఇవ్వకుండా మిగిలి ఉన్న దుస్తుల వివరాలు ఇవ్వాల్సిందిగా జిల్లా విద్యా శాఖ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, పంచాయతి రాజ్ కార్య నిర్వాహక ఇంజనీరు మల్లయ్య, రోడ్లు భవనాల శాఖ ఇంజనీర్ దేశ్యా నాయక్, పిడి డి ఆర్ డి ఏ, ఉమాదేవి, విద్యాశాఖ నుంచి అధికారులు, డి ఇ లు తదితరులు పాల్గొన్నారు.



# ఎరువులు, విత్తనాలు లోటు లేకుండా చూడాలి

- కల్తీ విత్తనాలు అమ్మితే కేసులు నమోదు చేయండి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి, విశాల భారతి:** జిల్లాలో రైతులు సేద్యం చేసేనాటికి విత్తనాలకు, ఎరువులకు లోటు లేకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టర్ తన ఛాంబర్ లో వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వర్షాలు ప్రారంభమై రైతులు సేద్యం చేసే సమయం ఆసన్నమైనందున రైతులకు అవసరమైన విత్తనాలు కానీ ఎరువులు కానీ కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. స్పందించిన జిల్లా వ్యవసాయ అధికారి జిల్లాలో సరిపడా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఎరువులు, విత్తనాల నిలువల గణాంకాలు తెలియజేశారు. జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, వ్యవసాయ ఏ.డి లు, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల వార్షికోత్సవ సభను విజయవంతం చేయండి

- టిఎంజెయు జిల్లా ప్రధాన కార్యదర్శి బేతమల్ల సహదేవ్
- టిఎంజేయు జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల శ్రీనివాస్



**మహబూబాబాద్ ,విశాలభారతి:** జిల్లా కేంద్రంలో ఈ నెల 30 న తెలంగాణ మాల జర్నలిస్టు అసోసియేషన్ మొదటి వార్షికోత్సవ సభను విజయవంతం చేయాలని టిఎంజెయు జిల్లా ప్రధాన కార్యదర్శి బేతమల్ల సహదేవ్, జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల శ్రీనివాస్ లు శుక్రవారం వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అర్హులైన ప్రతి వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనేక దశాబ్దాలుగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు కనీసం ఇల్లు లేని వారు ఎందరో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యొక్క నూతన ప్రభుత్వం హయాంలో అయినా ఇండ్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం అయినప్పటికీ నేటికీ జర్నలిస్టులకు 100% రాయితీతో ప్రైవేట్ పాఠశాలలో జర్నలిస్టు పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వలేదని తక్షణమే ఇవ్వాలని, కోరారు. అనేక సమస్యల సాధనకై జిల్లా కేంద్రంలో నిర్వహించే వార్షికోత్సవ సభకు జిల్లా మాల జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలో ఉన్న వివిధ జర్నలిస్టు సంఘాల నేతలు ఆయా జిల్లాల నుండి మాల జర్నలిస్టులు పాల్గొంటారని తెలిపారు.

## అందని ద్రాక్షగా ప్రైవేట్ విద్య

- విద్యా వ్యవస్థకు తూట్లు కార్పొరేట్లకు కోట్లు



**భద్రాచలం, విశాలభారతి:** ఏజెన్సీ ప్రాంతంలో విద్యా వ్యాపారం జోరుగా సాగుతున్న పట్టించుకోని అధికారులు పేద మధ్య తరగతి కుటుంబాల విద్యార్థిని విద్యార్థులకు ప్రైవేట్ విద్యాసంస్థలు ఆశలు చూపించి జాయిన్ చేస్తూ కోట్లకు కోట్లు గడిస్తున్నారు అధిక ఫీజులతో విద్యా వ్యాపారాన్ని కొనసాగిస్తూ విద్యార్థులను అధిక ఫీజులతో మనోవేదనకు గురి చేస్తున్నారు. ప్రైవేటు విద్యాసంస్థలు వారి సంస్థల్లో జాయిన్ అయ్యే ముందు డిజిటల్ లో సినిమా చూపించి వారి విద్యా సంస్థ పేద మధ్యతరగతి కుటుంబాల వారికి అనుకూలంగా ఫీజులు ఉంటాయని స్కాలర్షిప్ విద్యార్థిని విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తామని స్కాలర్షిప్ తోనే చదవచ్చని ఆశలు పెట్టి తీరా అడ్మిషన్ ఇచ్చిన తరువాత ఎగ్జామ్ ఫీజులని యూనిఫామ్ ఫీజులని బుక్స్ ఫీజులని అడ్మిషన్ ఫీజులని వేలకు వేలు దొడ్డిదారిన దోచుకోవటం పరిపాటిగా మారింది. చిన్న చిన్న గదులలో విద్యాబోధన చేయటం ఉపాధ్యాయులను వెట్టిచాకిరి చేయించుకుంటూ వారికి కూడా తక్కువ జీతాలు ఇస్తూ శ్రమ దోపిడికి పాల్పడుతున్నారు. విద్యార్థులు జాయిన్ అయిన తరువాత అనేక పేర్ల మీద డబ్బులు గుంజటం వారికి వెన్నతో పెట్టిన విద్యగా మారింది తల్లిదండ్రులను జలగల్లా పీకుతూ సర్టిఫికెట్లు ఇవ్వమని మనోవేదనకు గురి చేస్తున్నారు. చేరే ముందు నమ్మించి చేర్చుకున్నారని నమ్మి జాయిన్ అయితే అనేక ఫీజుల పేరు మీద డబ్బులు గుంజి నట్టేట ముంచారని తల్లిదండ్రులు గోడు వెళ్ళబోస్తున్నారు. సరైన వసతులు లేకపోయినా ఉన్నట్లు అనుమతి పొంది అధికారులను మంచిగా చేసుకొని వారికి ఇచ్చే మామూలను వాళ్లకు ఇస్తూ స్కూళ్లను నడిపిస్తున్నారు అధికారులను నిలదీసిన వాళ్లకు అధికారులు మీరు ఎందుకు జాయిన్ అయ్యారు ప్రైవేట్ సంస్థలు అంటే ఇలాగే ఉంటాయి మీకు ఇష్టమైతే చేరండి కష్టమైతే మానేయండి అని నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్న వైనం కనిపిస్తుంది. అంతేగాని విద్యార్థులను రాసిరంపాన పెడుతున్న విద్యాసంస్థలపై ఏ రకమైన చర్యలు తీసుకోకపోవడం గమనహార్హం. ఇంత నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్న అధికారులు ఉంటే పేద మధ్యతరగతి కుటుంబాల విద్యార్థిని విద్యార్థులు ఎలా చదువులు ముందుకు వెళ్తాయని పలువురు ప్రశ్నిస్తున్నారు.



## ఆస్పత్రుల అవకతవకలపై చర్యలు తీసుకోండి

- జిల్లా వైద్యాధికారిని కలిసి ఫిర్యాదు చేసిన శామ్యూల్ కార్తీక్

**శేరిలింగంపల్లి, విశాలభారతి:** నియోజకవర్గంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో జరుగుతున్న అవకతవకలపై చర్యలు తీసుకోవాలని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త శామ్యూల్ కార్తీక్ ఆరోపించారు. ఈ మేరకు గురువారం రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ నేపథ్యంలో గంగారంలోని దీపా న్యూరో మల్టి స్పెషలిటీ హాస్పిటల్ లో జరుగుతున్న ఆర్థిక అవకతవకలు,వైద్య చికిత్సల పై విచారణ జరిపించాలని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ సందర్భంగా టీపీసీసీ సమన్వయకర్త శామ్యూల్ కార్తీక్ మాట్లాడుతూ.. వైద్యం ప్రతి పేదవాడికి అందుబాటులో ఉంచడానికి కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని,ఇలాంటి సందర్భంలో వైద్యం పేరిట అక్రమాలకు పాల్పడే వారిని గుర్తించి ఉపేక్షించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్, విద్యార్థి సంఘం నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

## కారు ఢీకొని యువకుడు మృతి

- గ్రామంలో అలుముకున్న విషాదఛాయలు



**కోదాడ, విశాలభారతి:** జాతీయ రహదారి 65 పై సూర్యాపేట కోదాడ మధ్యలో తరచుగా జరుగుతున్న ప్రమాదాలలో గురువారం ఒక భయంకరమైన ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదాలకు పెట్టిన పేరుగా ఉన్న ఈ రహదారిలో అనునిత్యం ప్రమాదాలు జరుగుతూ ఎంతో మంది వికలాంగులుగా మారుతూ అనేకమంది మృత్యువాత పడిన పరిస్థితులు కొల్లలుగా ఉన్నాయి. అదే క్రమంలో మండల పరిధిలోని మాధవరం గ్రామ శివారులో గల గంగమ్మ తల్లి దేవస్థానం సమీపంలో జాతీయ రహదారిపై ఓ కారు అకస్మాత్తుగా వచ్చి ఢీకొనడంతో యువకుడు ప్రాణాలు కోల్పోయిన పరిస్థితి ఏర్పడింది. మునగాల ఎస్ఐ అంజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, మండల పరిధిలోని తిమ్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన తుమ్మల సోమలక్ష్మి కుమారుడు నాగరాజు (22) వృత్తిరీత్యా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు హాస్టల్ లో వార్డెన్ గా పనిచేస్తున్నాడు. ఇటీవల తన తల్లి సోమలక్ష్మికి అనారోగ్యంగా ఉండడంతో మునగాలలోని ఓ ప్రైవేటు దవఖానాలో ఆమెను చికిత్స చేయించుకొని ఆమెను అక్కడ నుండి తన గ్రామానికి ఆటోలో పంపించి ఆయన సూర్యాపేట తన విధులు నిర్వర్తించే నిమిత్తమై బయలుదేరి వెళ్తున్న క్రమంలో మండల పరిధిలోని మాధవరం గ్రామ శివారులో గల గంగమ్మ తల్లి గుడి వద్ద వెనక నుండి వస్తున్న ఓ కారు అకస్మాత్తుగా వచ్చి బలంగా ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. గంగమ్మ గుడి సమీపంలో ఉన్న కొంతమంది యువకులు 108కు ఫోన్ చేసి పరిస్థితిని తెలియజేయగా మెరుగైన చికిత్స కోసం తరలిస్తుండగా ఎల్బీనగర్ సమీపంలోనికి వెళ్ళగానే అతను తుది శ్వాస విడిచారని ఎస్సై అంజిరెడ్డి తెలిపారు. అక్కడి నుండి నేరుగా కోదాడలోని ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టు మార్టం నిమిత్తమై తరలించారు.



## కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**ఇందల్వాయి విశాల భారతి:** ఇందల్వాయి మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త తోట రాజన్నకు ఆరు నెలల క్రితం షుగర్ వ్యాధితో ఎడమ కాలు తీసివేయడం జరిగింది. మల్లాపూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ రాములు విషయం తెలిపిన తక్షణమే మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆయనను పరామర్శించడానికి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి బయలుదేరారు. ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్ ను తోట రాజన్న ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. సూపరిండెంట్ తెలిపిన వివరాల ప్రకారం షుగర్ వ్యాధి ఎక్కువ అవడంతో ఎడమ కాలు మోకాలి వరకు వ్యాధి సోగించిందని అందుకే మోకాలి వరకు కాలును తీసివేయడం జరిగిందని తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే తోట రాజన్న కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పి తాను అండగా ఉంటానని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే బాజి రెడ్డి గోవర్ధన్ తోపాటు మల్లాపూర్ మాజీ ఉపసర్పంచ్ రాములు ఉన్నారు.



## కేసీఆర్‌ను కలిసిన పార్టీ నేతలు

- భవిష్యత్ లో పార్టీకి మంచి రోజులు

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** మనకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ , బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నె అరవింద్ ఇరువురు గురువారం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి , బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నె అరవింద్ మాట్లాడుతూ కొందరు నాయకులు బీఆర్ఎస్‌ను వీడినంత మాత్రాన ఎలాంటి నష్టం లేదని పార్టీ అధినేత, మాజీ సీఎం కే చంద్రశేఖర్‌రావు సూచించారని తెలిపారు. ఎవరూ అధైర్యపడాల్సిన పనిలేదని, పార్టీకి తిరిగి మంచిరోజులు వస్తాయని భరోసా ఇచ్చారన్నారు. ప్రజలతో మమేకమయ్యేది బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారన్నారు.



## వికలాంగుల ఉద్యమ సారథి హెలెన్ కిల్లర్

- వికలాంగుల రాష్ట్ర నాయకులు సయ్యద్ ఖాజా

**కురవి, విశాలభారతి:** జిల్లా కేంద్రంలో వికలాంగుల ఉద్యమ సారథి హెలెన్ కిల్లర్ 144వ జయంతిని కొరవి మండలంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వికలాంగుల సంఘం రాష్ట్ర నాయకులు సయ్యద్ ఖాజా హాజరై మాట్లాడుతూ.. తన జీవితాన్ని ఆందుల సేవకు స్వచ్ఛంద గా అర్పించులోని అమెరికన్ ఫౌండేషన్ ఫర్ ద బ్లైండ్ సంస్థ నీ స్థాపించి దాని నిది సేకరణకు ప్రపంచ వ్యాప్తంగా పర్యటించారు. సమావేశాలు మరియు సదస్సులు నిర్వహించి భారీ స్థాయిలో నిధులను సేకరించి వికలాంగుల సంక్షేమం కోసం కృషి చేశారు అదే ఆమె స్ఫూర్తి తో రాష్ట్ర మొత్తం మీద ఉద్యమాలు నడుస్తున్నాయి ఆసరా మరియు చేనేత అరు నెలలు గడిచినా పించన్ పెంపు ఉసే ఎత్తని రాష్ట్ర ప్రభుతం పెన్షన్ పెంపు సాధన కోసం ఉద్యమానికి చేయూత లబ్ధిదారులు సిద్ధం కావాలి అలాగే బ్యాక్ లాక్ పోస్టులు మరియు బస్ వికలాంగుల ఉచిత ప్రయాణం అలాగే 2024 నుంచి కొత్త పెన్షన్ పెంపు అమలయ్యేలా కృషి చేయాలి ఇండ్లు ఇవ్వాలి వికలాంగుల పరికరాలు అందించే విధంగా చూడాలని రాష్ట్ర నాయకులు సయ్యద్ ఖాజా ప్రభుత్వన్ని డిమాండు చేశారు.



## ఫిర్యాదులను ఆన్లైన్ లో ఎంట్రీ చేయాలి

- గ్రామాలలో ప్రతి సమాచారం సిబ్బందికి తెలిసుండాలి
- జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్

**గార్ల, విశాలభారతి :** పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదును ఆన్లైన్ లో ఎంట్రి చేసి ఫిర్యాదు దారులకు రిసిప్ట్ ఇవ్వాలని మరియు వచ్చిన ఫిర్యాదుల పై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశించారు. గార్ల పోలీస్ స్టేషన్ ను సందర్శించి స్టేషన్ రికార్డ్స్ ను, స్టేషన్ పరిసరాలను పోలీస్ స్టేషన్ లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను తనిఖీ చేసి పరిశీలించారు. అందులో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు . రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, ఎస్ హెచ్ వో, మెన్ రెస్ట్ రూమ్ , లాక్ అప్ రూమ్ ను తదితర ప్రదేశాలను పరిశీలించారు. అలాగే కోర్టు విధులు నిర్వహించే అధికారుల రూమ్ లో రికార్డ్స్ భద్రపరచుట, 5S అమలు తీరును పరిశీలించారు. స్టేషన్ పరిసరాలను, గదులను, రికార్డులను ఎవరి పరిధిలో వారు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి రావు,గార్ల బయ్యారం సీఐ రవి కుమార్, గార్ల ఎస్.ఐ జీనాథ్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## వెస్ట్ జోన్ ను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుకుందాం

- సానిటేషన్ విభాగం సమీక్ష సమావేశంలో జెడ్సీ ఉపేందర్‌రెడ్డి

**శేరిలింగంపల్లి, విశాలభారతి:** స్వచ్ఛ పరిసరాలు,వ్యర్థాల నిర్వహణ ఇంటి వద్దే చెత్త విభజన సహా ఇతర అన్ని అంశాలలో ఐటీ,పరిశ్రమలకు వేదికగా ఉన్న శేరిలింగంపల్లి జోన్ ను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుకునేందుకు సమన్వయంతో కృషి చేయాలని జడ్సీ ఉపేందర్‌రెడ్డి అధికారులు సూచించారు. ఆయా విభాగాల అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయటం ద్వారా సులువుగా లక్ష్యాన్ని చేరుకోవచ్చునన్నారు. జోన్ పరిధిలోని సానిటేషన్ నిర్వహణపై జోనల్ కార్యాలయంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోన్ వ్యాప్తంగా వాణిజ్య ప్రాంతాలలో చెత్త సేకరణ వంద శాతం అత్యంత పకడ్బందీగా జరగాలన్నారు. ఇండ్ల వద్దే తడి, పొడి చెత్త వంద శాతం సేకరణ జరగాలని,ఆ మేరకు స్వఛ్ ఆటోలు సైతం అదే లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో చెత్త వేసే ప్రాంతాలను గుర్తించి పూర్తి స్థాయిలో నిర్మూలించాలని, ఆ ప్రాంతాలను ఆహ్లాదంగా తీర్చిదిద్దాలని జడ్సీ పేర్కొన్నారు. కార్యక్రమంలో నాలుగు సర్కిళ్ల డీసీలు రజనీకాంత్‌రెడ్డి,వంశీకృష్ణ, సురేష్ నాయక్, వైద్యాధికారులు, పీహోలు, ఎస్ఎస్ లు, ఎస్ఆర్‌పీలు పాల్గొన్నారు.



## వల్లాలలో ఉచిత మెగా వైద్య శిబిరం

**శాలిగౌరం, విశాలభారతి:** వల్లాల గ్రామంలో ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ ద్వారా కవనెంట్ చర్చి వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంను ఎంపీటీసీ మాదగోని కవిత రామలింగయ్య ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో 400 మందికి ఉచితంగా డాక్టర్ రక్త పరీక్షలు, బిపి , ఈసీజీ,షుగర్, కంటి పరీక్షలు చేసి అద్దాలు పంపిణీ చేశారు. ఉచితంగా మందులు పంపిణి చేశారు. కార్యక్రమంలో టీమ్ లీడర్ జంగా జయరాజు,క్యాంపు కోఆర్డినేటర్, పాస్టర్ జిల్లా శ్యాంసన్, డాక్టర్లు వాసవి, భారత్, స్వరూప్, మనోజ్ఞ , ఆశ్రయం పారామెడికల్ స్టాఫ్ జానకి రామ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్.. వ్యక్తి మృతి

**అనంతగిరి, విశాలభారతి:** విద్యుత్ షాక్ కు గురై వ్యక్తి మృతి చెందిన ఘటన గురువారం సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం తెల్ల బండ తండా గ్రామానికి చెందిన.బానోతు సోమ్లా వయస్సు (51) వ్యవసాయం యాసంతపురం గ్రామం నందు గద్దె ప్రసాదరావు ఇంటి వద్ద వీరు జీతం ఉండడం జరుగుతుంది. రోజు వారీగా జీతం ఉన్న క్రమంలో పనుల నిమిత్తం వారి ఇంటి వద్ద పని చేస్తుండగా పక్కనే మామిడి తోట పాటి రామయ్య ఫెన్సింగ్ కు విద్యుత్ తీగలు తగలడంతో అక్కడిక్కడే మృతి చెందాడు.సోమ్లా పెద్ద కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



## సీజనల్ వ్యాధుల నివారణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలి

- మహిళా శక్తి ద్వారా సామర్థ్యాన్ని పెంపొందించడం
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, విశాలభారతి:** ఆరోగ్య రహిత జిపిలుగా తీర్చిదిద్దటమే మన ముందున్న లక్ష్యమని అధికారులు ప్రత్యేక కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీడీఓ లు, జి.పి. కార్యదర్శులు, మెడికల్ అధికారులతో జి.పి. లపై ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం మొదలైనందున జి.పి.లలో ఎక్కడకూడా జ్వరాలు, అంటువ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారులతో పాటు గ్రామ, మండల స్థాయి అధికారులు కలసి పనిచేస్తూ నివారణకు కృషి చేయాలని సూచించారు. అలాగే అన్ని పి.హెచ్.సి లలో మందులు, టెస్టింగ్ కిట్స్ , వైద్యాధికారులు అందుబాటులో ఉండి వచ్చే రోజులకు వైద్య సేవలందించాలని సూచించారు. ప్రతి పి.హెచ్.సి లో ఓ.పి శాతం పెరగాలని అలాగే డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫివర్స్ ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిదంగా జి.పి.లలో రోజువారీ పారిశుధ్య పనులు ఎప్పడికప్పుడు చేపట్టాలని , వాటర్ ట్యాంక్ లను క్లోరినేషన్ చేపట్టాలని, వర్షం నీరు, మురుగు నీరు నిల్వను గుర్తించి తొలగించి ఆ ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లాలని సూచించారు. గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రజలకు ఉదయం పూట వాహనాల ద్వారా మెసేజ్ రూపంలో అందించాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పి సి.ఈ. ఓ వివి అప్పారావు, డే.ఎఫ్.ఓ సతీష్ కుమార్, పి.డి. మధుసూదన రాజు, డి.పి.ఓ సురేష్ కుమార్, ఎడి ఎంహెచ్ వో నిరంజన్, ఎంపీడీఓ లు, కార్యదర్శులు, ఎంపీవోలు, ఎపివోలు తదితరులు పాల్గొన్నారు.



## పెంచిన పెన్షన్ ఇంకెప్పుడు అమలు చేస్తారు

- జులై 5 న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ ఎదుట ధర్నా
- జులై 6 నుంచి 16 వరకు మండల కేంద్రాలలో ధర్నాలు
- విహెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ళ జంగయ్య వెల్లడి

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు పెంచిన పెన్షన్ ను ఇంకెప్పుడు అమలు చేస్తారనీ విహెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ళ జంగయ్య ప్రశ్నించారు. మండల కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెంచిన వికలాంగుల పెన్షన్ ను వెంటనే అమలు చేస్తూ జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికలలో వికలాంగులకు రూ. 6 వేల పెన్షన్, వృద్ధులకు, వితంతువులకు రూ .4 వేల పెన్షన్ పెంచుతామని చెప్పి , 6నెలలు గడుస్తున్న నేటికీ ఎలాంటి ప్రకటన చేయకపోవడం విస్మయానికి గురిచేస్తోందన్నారు. ఈ పెన్షన్ ల పెంపు మందక్రిష్ణ మాదిగ నాయకత్వంలో జరిగే పోరాటంతోనే సాధ్యమౌతుందని అన్నారు. జూలై 5న అన్ని జిల్లా కలెక్టరేట్ల ముందు వేల మంది పెన్షన్ దారులతో మహా ధర్నా నిర్వహిస్తామన్నారు. జులై 6 నుండి 16 వరకు మండల కేంద్రాలలో ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే చలో హైద్రాబాద్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో జిల్లా మాజీ అధ్యక్షుడు చిట్టి రాజు, జిల్లా ఇంచార్జీ కరంటోత్ శ్రీనివాస్,జిల్లా నాయకులు యాచారం జంగయ్య,గువ్వల యాదయ్య,బాల్ రాజు, సలిం జుట్టు సతీష్, సంజీవ, తదితరులు పాల్గొన్నారు.



# వర్షా కాలం దృష్ట్యా పటిష్ట చర్యలు చేపట్టండి

- జోన్‌లో పలు ప్రాంతాలలో విస్తృత పర్యటన
- అధికారులను అప్రమత్తం చేసిన జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి

**శేరిలింగంపల్లి, విశాలభారతి:** వర్షాకాలం దృష్ట్యా అధికారులు, సిబ్బంది, అప్రమత్తంగా పటిష్ట చర్యలు చేపట్టాలని వెస్ట్ జోన్ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి అధికారులకు ఆదేశించారు.వెస్ట్ జోన్ జడ్సీగా బాధ్యతలు స్వీకరించిన ఉపేందర్‌రెడ్డి ఇంజినీరింగ్, బయోడైవర్సిటీ, సానిటేషన్, విద్యుత్,విభాగాల అధికారులతో కలిసి శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని నెక్టార్ గార్డెన్, త్రిషూల్ గ్రాండ్, బయో డైవర్సిటీ, నెక్టార్ గార్డెన్, లింగంపల్లి ఆర్‌యూబీ, బయో డైవర్సిటీ కూడలి ప్రాంతాలలో గురువారం ఉదయం విస్తృత పర్యటన చేపట్టారు. వర్షాకాలం నేపథ్యంలో జోన్ వ్యాప్తంగా ఎక్కడా ముంపు సమస్యలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు.ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పని చేయటం ద్వారా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీ రజనీకాంత్‌రెడ్డి,ఎస్‌ఈ శంకర్ , ఈఈ శ్రీనివాస్, పట్టణ ప్రణాళిక ఏసీపీ మెహ్రా, వైద్యాధికారి డాక్టర్ నగేష్‌నాయక్ ,డీఈ, ఏఈ, తదితరులు పాల్గొన్నారు.



# కొండగట్టు ఆలయానికి పవన్ కళ్యాణ్

**కూకట్ పల్లి, విశాలభారతి:** నియోజకవర్గం పరిధిలోని 5 ఫేస్ జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ కు ఘన స్వాగతం పలికేందుకు కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ నియోజకవర్గ ముఖ్య నాయకులతో గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటి సారిగా ఈ 29న తెలంగాణ రాష్ట్రంలోని కొండగట్టు అంజన్న సన్నిధిలో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు విచ్చేస్తున్నారు. జనసేన నాయకులు మరియు వీర మహిళలు నియోజకవర్గం నుంచి తరలి వెళ్లి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, కాకుమాను లక్ష్మణ రావు, వేముల మహేష్ , కలిగినిడి ప్రసాద్, అడబాల షణ్ముఖ, పులగం సుబ్బు , పసుపులేటి ప్రసాద్, ఆకాష్ రెడ్డి, మణికంఠ, వీర మహిళలు అడబాల లక్ష్మీ , శిరీష తదితరులు పాల్గొన్నారు .



# డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలి

- మధునూరే రాహుల్

**సికింద్రాబాద్ విశాలభారతి:** డీఎస్సీ పరీక్ష తేదీని పొడిగించాలని ఉస్మానియా యూనివర్శిటీ ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రాహుల్ మధనూరె విలేకరులతో మాట్లాడుతూ. టీచర్ రిక్రూట్‌మెంట్ కోసం తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన తేదీని పొడిగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ నెలలో టెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వంతో డిఎస్సీ పరీక్ష తేదీని మరో రెండు నెలలు పొడిగిస్తూ తమకు గడువు ఇవ్వాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులకు సమయం లేకపోవడంతో నెలలో పరీక్షలకు ఎలా ప్రిపేర్ అవుతారో తెలుసుకోవాల్సిన ప్రభుత్వం పిల్లలకు అన్యాయం చేస్తుందని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో నిరుద్యోగుల పాత్ర అత్యధికంగా ఉంది కాబట్టి ప్రభుత్వం మా నిరుద్యోగులకు అండగా నిలవాలని కోరుతున్నారు. ఈ పరీక్ష తేదీని పొడిగించి నిరుద్యోగ అభ్యర్థులకు న్యాయం చేయాలని లేని యెడల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంగళదాస్, విజయ్, సాయి, హర్షవర్ధన్ పాల్గొన్నారు.



# డ్రైనేజీ సమస్యను పూర్తి చేస్తా

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, విశాలభారతి:** అల్లాపూర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ లో అంతర్గత డ్రైనేజీ పొంగి పొర్లుతుందన్న విషయం తెలుసుకున్న కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులతో కలిసి డ్రైనేజీ పొంగుతున్న ప్రాంతాన్ని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ విధంగా డ్రైనేజీ పొంగుతుంటే డ్రైనేజీ నీళ్లు ఇండ్లలోకి చేరుతుందని, అందువలన ప్రజలు అనారోగ్య సమస్యలకు గురవుతారన్నారు. కావున వీలైనంత త్వరగా డ్రైనేజీ పనులను పూర్తి చేయాలని, 20 వేల లీటర్ల మంచినీళ్ళ వాడుకోవడం కోసం గత ప్రభుత్వం జీఓ జారీ చేసింది. అయినా వాటర్ వర్క్స్ అధికారులు గత ప్రభుత్వంలో వాడుకున్న నీటికి కూడా డబ్బులు కట్టమని ప్రజలకు పిడిస్తున్నారు. ఈ విధంగా ప్రజలను ఇబ్బందులు పెట్టి డబ్బులు తీసుకొవడం మంచి పద్ధతి కాదని, పేదవారిని ఇబ్బంది పెట్టి అధికారులు డబ్బులు వసూలు చేస్తే ప్రజా ఉద్యమం చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లింగాల ఐలయ్య, వీరారెడ్డి, సయ్యద్ రియాజ్, రమేష్ , ముత్యాల దుర్గ మరియు జీహెచ్ఎంసీ అధికారులు డి.ఈ ఆనంద్, ఎ.ఈ.రంజిత్, జలమండలి అధికారులు విలయం ప్రకాష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ కడుపు నుంచి అండాశయ తిత్తి తొలగింపు

- తిత్తిని తీసివేసిన మెడికవర్ ఆసుపత్రి వైద్యులు





**పటాన్ చెరు,విశాలభారతి:** అతి పెద్ద అండాశయ తిత్తిని మహిళ కడుపు నుంచి మెడికవర్ వైద్యులు తొలగించారు. శ్వాస తీసుకోవటంలో తీవ్రమైన ఇబ్బంది, నడవలేకపోవడం, పొత్తికడుపు పెద్దగా మారటం వంటి సమస్యలతో 40 ఏళ్ల మహిళ సోమవారం ఉదయం రామచంద్రాపురం పట్టణం అశోక్ నగర్ లోని మెడికవర్ హాస్పిటల్స్‌కు వచ్చిన వెంటనే తదుపరి పరీక్షల కోసం ఆమెను హాస్పిటల్ లో చేర్చుకున్నారు. ఆమెకు చేసిన స్కానింగ్ లో పొత్తికడుపు నుండి బొడ్డు ప్రాంతం వరకు పెద్ద తిత్తి (సిస్ట్) ఉన్నట్లుగా గుర్తించటం జరిగింది. "ఇది చాలా పెద్ద అండాశయ తిత్తి". జననేంద్రియాల పరీక్షలో, గర్భాశయం సాధారణంగా ఉన్నట్లు గుర్తించబడింది. తిత్తి ద్రవ్యరాశి కారణంగా కుడి ఫోర్నిక్స్ లేకుండా పోయింది. కణితి గుర్తులు సాధారణ పరిమితిలో ఉన్నాయి. కుడి వైపు ఒక పెద్ద అడ్నెక్సల్ తిత్తి కనిపించింది. ఎడమ అండాశయం ఎటువంటి అసాధారణతను చూపలేదు, శస్త్రచికిత్సకు సంబంధించిన అన్ని ఇతర పరీక్షలు సాధారణ పరిమితుల్లోనే ఉన్నాయని సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ మిధున కెఎస్ అన్నారు. ఆమెకు ఆపరేషన్ చేయటంతో పాటుగా క్యాన్సర్ అవకాశాలను తోసిపుచ్చారు. తొలగించబడిన అతిపెద్ద తిత్తి ఇదేనని వైద్య బృందం పేర్కొంది. దీనిని తొలగించటం కోసం ఓపెన్ సర్జరీ చేశారు. టోటో పద్ధతిలో ఈ తిత్తి తొలగించబడింది. రోగి తిత్తి 10 కిలోల బరువు ఉంటుంది. ఓపెన్ సర్జరీ ద్వారా దాదాపు 45 నిమిషాలలో ఈ తిత్తి తొలగించబడినది. అతి పెద్ద తిత్తి. మెడికవర్ హాస్పిటల్స్, అశోక్ నగర్ బ్రాంచ్‌లో చివరిగా తొలగించబడిన తిత్తి పరిమాణం 15 సెం.మీ మాత్రమే కాగా ఈ తిత్తి పరిమాణం 17x16x11 సెంటీమీటర్ ఉందని డాక్టర్ మిధున అన్నారు. శస్త్రచికిత్స జరిగిన రోజు సాయంత్రం రోగిని నడిపించామని, మరుసటి రోజు పూర్తి ఆహారం తీసుకోవడం ప్రారంభించారని డాక్టర్ మిధున చెప్పారు. చాలా మంది మహిళలు కాస్త కడుపు నొప్పి ఉండి పీరియడ్స్ రెగ్యులర్‌గా ఉండటంతో సమస్యను గుర్తించలేరు. దురదృష్టవశాత్తూ కొందరికి ఇది క్యాన్సర్‌గా మారవచ్చు. కాబట్టి జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. సాధారణంగా రుతుక్రమం ఆగిన స్త్రీలలో లేదా యుక్త వయస్సులో ఉన్న బాలికలలో తిత్తులు కనిపిస్తాయి అని డాక్టర్ మిధున చెప్పారు. ఆరు నెలల క్రితమే రోగికి పొట్ట పెరగటం ప్రారంభమైనది. అయితే ఆమెకు 2 సంవత్సరాల క్రితమే శస్త్రచికిత్స సూచించారు కానీ, ఇబ్బందికర లక్షణాలు లేకపోవటంతో ఆమె దానిని విస్మరించారని ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు.



# పనుల్లో నాణ్యతలు పాటించాలి

- పనులను పరిశీలించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

**శేరిలింగంపల్లి, విశాలభారతి:** గచ్చిబౌలి డివిజన్ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని స్థానిక కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు.గచ్చిబౌలి డివిజన్ పరిధిలో నీ గోపన్ పల్లి గ్రామంలో రూ.30 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు,పనులను కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నిర్ణీత సమయంలో సీసీ రోడ్డు,భుగర్భ డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు.అంతకు ముందు కాలనీ వాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, శ్రీనివాస్,ప్రభాకర్,మురగన్ మన్నేరమేష్,రంగస్వామి,చిన్న శ్రీకాంత్,వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్,మల్లేష్, కాలనీ వాసులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ
- బాధితుడికి సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీ అందజేసిన ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి, విశాలభారతి:** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి కాలనీకి చెందిన భీమరాజుకు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.75, వేల ఆర్థిక సాయాన్ని గురువారం ఎమ్మెల్యే నివాసంలో లబ్ధిదారునికి చెక్కు రూపేణా నగదును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని పేర్కొన్నారు.అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని తెలిపారు.ఈ మేరకు వైద్య చికిత్సకి సహకారం అందించిన ఎమ్మెల్యే గాంధీకి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

- కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

**కూకట్ పల్లి, విశాలభారతి:** బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫూల్ బాగ్ కాలనీలో జరుగుతున్న వీడీసీసీ రోడ్డు పనులను స్టాండింగ్ కమిటీ సభ్యులు బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అధికారులకు సూచిస్తూ కాలనీ నీరు ఆగకుండా లెవెలింగ్ మెయింటైన్ చేస్తూ అలాగే నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్వాణ పనులను త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని ఆదేశించారు. అదేవిధంగా కాలనీలో ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తినా తక్షణమే తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం డీఈ బాలకిషన్, ఏఈ మహమ్మద్ రషీద్, వర్క్ ఇన్స్పెక్టర్ రాములుతో పాటు కాలనీ అధ్యక్షులు సభాపతి రెడ్డి, అనిల్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, బాల్ రెడ్డి, భగవాన్, మల్లారెడ్డి, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జులై 20న గీతం 15వ స్నాతకోత్సవం

**పటాన్ చెరు,విశాలభారతి:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ 15వ పట్టాల ప్రదానోత్సవం (స్నాతకోత్సవం) జులై 20, 2024న (శనివారం) నిర్వహించనున్నట్టు గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్ వెల్లడించారు. గీతం హైదరాబాద్ ప్రాంగణంలో ఇంజనీరింగ్, మేనేజ్మెంట్, సైన్స్, ఫార్మసీ, హ్యూమానిటీస్, ఆర్కిటెక్చర్ కోర్సులను 202324 విద్యా సంవత్సరం నాటికి పూర్తిచేసిన విద్యార్థులు, డిగ్రీలు పొందడానికి అర్హులని, అందుకోసం జులై 7వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం గీతం వెబ్ సైట్ www.gitam.edu ను సందర్శించాలని రిజిస్ట్రార్ సూచించారు.



# అక్రమ లేఅవుట్లు పట్టించుకోని రెవెన్యూ అధికారులు

**మేడిపల్లి, విశాలభారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పర్వతపూరం సాలార్జంగ్ కంచ సర్వేనెంబర్1,లో గల సీలింగ్ భూమిలో గల ఆరు ఏకరాల 13, గుంటల భూమిని భూ కబ్జాదారులు అక్రమంగా అమ్ముకొని భవనాల నిర్మిస్తున్నారు. ఈ విషయం పై స్థానిక నాయకులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన మేడిపల్లి రెవిన్యూ అధికారులు పట్టించుకోవడం లేదు. అన్ని ,మేడ్చల్ జిల్లా గ్రంథలయ మాజీ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి, ఆరోపించారు. ఈ విషయంపై వారు మాట్లాడుతూ. పూర్వ గ్రామంలోని సర్వేనెంబర్ 1, 10 ,11, లో దాదాపు 36, ఎకరాల సీలింగ్ భూమి ఉందని ,ఈ భూమిని కొంతమంది పర్వతాపూరం గ్రామ పెద్దలు రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కలిసి అక్రమంగా లే అవుట్ చేసి మున్సిపాలిటీ నుండి దొంగ పత్రాలు సృష్టించి దొంగ పర్మిషన్లు పొంది. ఇల్లు నిర్మాణం చేస్తున్నారని, ఈ స్థలంలో 1996లో హుడా ఆధ్వర్యంలో లే అవుట్ వేసి గ్రామంలో ఉన్న పేదలకి దాదాపు 147 కుటుంబాలకి 60 గజాల చొప్పున ప్లాట్స్ ఇచ్చారు. అని వివరాలన్నీ కూడా తమ వద్ద ఉన్నాయని అప్పుడు వేసిన హుడా లే అవుట్ పర్మిట్ నెంబర్ లబ్ధిదారులకు ఇచ్చిన పట్టాలు రికార్డ్ తమ వద్ద ఉన్నాయని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పడినాక స్థానికంగా మేయర్ కొంతమంది కార్పొరేటర్లు కలిసి ఈ ప్రభుత్వ భూమిని కబ్జా చేయాలని నెపంతో అప్పుడున్న బీఆర్ఎస్ పార్టీ అధికారం అడ్డుగా పెట్టుకొని వారు అక్రమ లే అవుట్ చేసి అక్రమ నిర్మాణాలకు పర్మిషన్లు ఇచ్చి నిర్మాణాలు చేపడుతున్నారని ఈ విషయంపై స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిట్ట నరసయ్య, దేశవాని శ్రీనివాస్ గౌడ్, దుబ్బాక వెంకటేష్ గౌడ్, ఉన్నత అధికారులకు ఎన్నోసార్లు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోవడం లేదని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినాక వారి అక్రమాలని బయటికి వస్తాయని ఆలోచనతో బిల్డర్ల తో త్వరగా పనులు పూర్తి చేసుకోవాలని వారు రాత్రికి రాత్రే ఇండ్ల నిర్మాణాలు చేపడుతున్నారని ప్రభుత్వ భూమి అయినటువంటి ప్రజల ఆస్తిని కాపాడుకోవాలని సంకల్పంతో మరొకసారి ఉన్నత అధికారుల దృష్టి తీసుకెళ్లి ఈ అక్రమ నిర్మాణాలు తొలగించడానికి ఫిర్యాదు చేయగా వచ్చినటువంటి రెవెన్యూ అధికారులను కొంతమంది బీ ఆర్ ఎస్ పార్టీ కార్పొరేటర్లు కూల్చకుండా అడ్డు తలిగినారని, రెవిన్యూ అధికారులు వెనుతిరిగారని ప్రభుత్వ ఆస్తులు కాపాడాల్సిన రెవెన్యూ సిబ్బంది. అక్రమార్కులతో చేతులు కలవడం దురదృష్టకరమని వారు ఆరోపించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్ట నరసయ్య గౌడ్, దేశగౌని శ్రీనివాస్ గౌడ్, దుబ్బక వెంకటేష్ గౌడ్, ఆడాల నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా సెల్ టవర్ల నిర్మాణం

- సెల్ టవర్ల ద్వారా ప్రజల ప్రాణాలతో చెలగాటం
- సెల్ టవర్ల రేడియేషన్ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది

**మేడిపల్లి, విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలచిత్తారి నగర్ లో అక్రమంగా సెల్ టవర్ నిర్మాణం, దీనిని బోడుప్పల్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పడతం లోకేష్ ఆధ్వర్యంలో పనులు నిలిపివేయడం జరిగినది. తక్షణమే దీన్ని కమిషనర్ కాలనీ వాసులు తెలియజేయాలని, పనుల ఆపాలని డిమాండ్ చేశారు. సెల్ఫోన్ టవర్ల వల్ల రేడియో ఫ్రీక్వెన్సీ రేడియేషన్ ఇబ్బడి ముబ్బడిగా పెరిగి పోతుందని, దీనివల్ల పర్యావరణానికి తీవ్రనష్టం జరుగుతుందని పలువురు వాదిస్తున్నారు. ఇలాంటివి పాఠశాలల దగ్గర నిర్మించడము ప్రాణాలతో చెలగాటమని కాల్ మీ వాసులు వాపోయారు తక్షణమే ఈ సెల్ టవర్ ను అడ్డుకోవాలని కమిషనర్ కోరుకుంటున్నారు. ఫోన్ల వేగం పెరుగుతున్న కొద్దీ యువత, పిల్లలు వాటికి మరింత అతుక్కు పోతున్నారు. సెల్‌ఫోన్‌లు, టవర్ల నుంచి వెలువడే రేడియేషన్ ప్రాణాలకు ప్రమాదమని ఈ మధ్య కాలంలో అనేక మంది నోటి నుండి వినిపిస్తున్న మాటలు. సెల్‌ఫోన్లు జనం చేతుల్లోకి వచ్చినప్పటి నుంచే కొన్ని భయాలు రాజ్యమేలుతున్న మాట నిజం. ఈ నేపథ్యంలో సెల్ టవర్లతో ప్రమాదం ఉంటుందని అంతా బలంగా నమ్ముతున్నారు. సెల్‌ఫోన్ టవర్ల నుంచి, మొబైల్స్ నుంచి వెలువడే రేడియేషన్ మనుషులపై ఎలాంటి ప్రభావం చూపుతుందన్న చర్చ గత దశాబ్ద కాలంగా సాగుతుంది. నేటికి దీనిపై స్పష్టత లేకుండా పోయింది. సెల్ ఫోన్ టవర్ల రేడియేషన్ల వల్ల పిచ్చుకలు కనుమరుగయ్యాయని, పలు జాతుల పక్షులు అంతరించిపోతున్నాయని, ఆ రేడియేషన్ మనుషులకు కూడా హాని కలిగిస్తుందని ఇప్పటి వరకూ చాలామంది నిపుణులు హెచ్చరిస్తూ వచ్చారు. ఇందులో కాలనీ ప్రెసిడెంట్ శంకరయ్య, పడతం లోకేష్, జయ కృష్ణ, హనుమంతు, నారాయణ, నరసింహ,రాజు, వెంకట్ రెడ్డి, లక్ష్మీనారాయణ, బి ఎన్ పతి, రామకృష్ణ, సాయి మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# త్వరితగతిన కమ్యూనిటీ హాల్ పనులు

- భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి

**పటాన్ చెరు,విశాలభారతి:** నిర్మాణ దశలో ఉన్న కమ్యూనిటీ హాల్ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసు కొచ్చే విధంగా కృషి చేస్తున్నామని కార్పొరేటర్ సింధూ ఆదర్శ్ రెడ్డి అన్నారు. భారతి నగర్ డివిజన్ బాంబే కాలనీలో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ పనులను గురువారం కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుమారు రూ.1 కోటి 69లక్షల జిహెచ్ఎంసి నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. పనుల్లో వేగం పెంచాలని, బస్తీవాసులకు ఉపయోగపడే విధంగా నిర్మాణ పనులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్ ను కోరారు. అన్ని విధాల శుభకార్యాలు నిర్వహించుకునేలా కమ్యూనిటీ హాలును తీర్చిదిద్దనున్నట్లు, ఇది పేదలకు ఎంతో ఉప యోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ ఎ.ఈ చంద్రశేఖర్, ఇంజనీర్ శ్రవణ్, సర్కిల్ యువత ప్రెసిడెంట్ నరసింహ, మైనారిటీ సెక్రెటరీ గౌస్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కృష్ణ గౌడ్ , కుటుబుద్దీన్, శ్యామ్, కాంట్రాక్టర్ వెంకట్రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily
శుక్రవారం, 28.06.2024
హైదరాబాద్



# కల్కి రిలీజ్ తో కళకళలాడుతున్న థియేటర్స్



రెబెల్ స్టార్ కల్కి సినిమా గ్రాండ్ రిలీజ్ తో మళ్లీ తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా థియేటర్స్ కళకళలాడుతున్నాయి. నిన్నటి నుంచే కల్కి సినిమా థియేటర్స్ దగ్గర సందడి మొదలైంది. ఏ,బీ,సీ సెంటర్స్ మల్టీప్లెక్సులు అనే తేడా లేకుండా అన్ని థియేటర్స్ వద్ద పండుగ వాతావరణం నెలకొంది. కల్కి సినిమా ఎర్లీ మార్నింగ్ షోస్ నుంచే బ్లాక్ బస్టర్ టాక్ వచ్చింది. సమ్మర్ ముందు నుంచి ప్రేక్షకులు లేక వెలవెలబోయిన థియేటర్స్ ఇప్పుడు హౌస్ ఫుల్ బోర్డులతో సందడిగా మారాయి. కల్కి రిలీజ్ తో ఎగ్జిబిటర్స్ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. సకుటుంబంగా ప్రేక్షకులు కల్కి సినిమా చూసేందుకు థియేటర్స్ కు వెళ్తున్నారు. ఆన్ లైన్, ఆఫ్ లైన్ లో టికెట్ అమ్మకాలు రికార్డ్ స్థాయిలో జరుగుతున్నాయి. రికార్డ్ స్థాయిలో స్క్రీన్స్ ఉన్నా..టికెట్స్ దొరకనంత క్రేజ్ తో కల్కి ప్రదర్శితమవుతోంది. మైథాలజీ సైఫైగా కల్కి సినిమాను అద్భుతంగా రూపొందించిన దర్శకుడు నాగ్ అశ్విన్ కు, హాలీవుడ్ స్థాయి ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో నిర్మించిన వైజయంతీ మూవీస్ కు అందరి దగ్గర నుంచి ప్రశంసలు అందుతున్నాయి.



# పవన్ ఉస్తాద్ డేట్ ఫిక్స్



పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో ప్రారంభం అయిన సినిమా ఉస్తాద్ భగత్ సింగ్. తమిళ సూపర్ స్టార్ విజయ్ నటించిన హిట్ మూవీ తేరి కి ఉస్తాద్ భగత్ సింగ్ రీమేక్ అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మైత్రి మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో ఈ సినిమా నిర్మాణం మొదలు పెట్టారు. కేవలం మూడు నెలల్లో ముగించి విడుదల చేస్తానంటూ దర్శకుడు హరీష్ శంకర్ చెప్పాడు. కానీ ఆ మూడు నెలల డేట్లను కూడా పవన్ ఇచ్చే పరిస్థితి లేదు. ఇప్పటి వరకు కేవలం పది నుంచి పదిహేను రోజుల షూట్ మాత్రమే పూర్తి అయ్యింది. బ్యాలన్స్ షూట్ ఇంకా చాలా ఉందని సమాచారం అందుతోంది. పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఏపీ ఉప ముఖ్యమంత్రి, అంతే కాకుండా పలు శాఖలకు మంత్రిగా వ్యవహరిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఆయన చేయాల్సిన సినిమాలను పూర్తి చేస్తాడా లేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సగానికి పైగా పూర్తి అయిన సినిమాలకు ఏదో ఒక విధంగా డేట్లు ఇస్తాడనే టాక్ వినిపిస్తుంది. తేరి సినిమా తెలుగు రీమేక్ పరిస్థితి ఉందా? లేదా? అన్నట్టుగా ఉంటే, హిందీ రీమేక్ మాత్రం రెడీ అవుతోంది. ఒరిజినల్ వర్షన్ దర్శకుడు అట్లీ హిందీలో రీమేక్ ను నిర్మిస్తూ ఉంటే, కలీస్ దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా బేబీ జాన్ సినిమాను ఇదే ఏడాది డిసెంబర్ 25న విడుదల చేయబోతున్నట్లుగా ప్రకటించారు.

# లవ్లీ బ్యూటీ నెవ్వర్ బిఫోర్

పుష్కర కాలం క్రితం ఆది సాయి కుమార్ తో కలిసి లవ్లీ సినిమాలో హీరోయిన్ గా నటించిన ముద్దుగుమ్మ శాన్వీ శ్రీవాస్తవ. మొదటి సినిమాతోనే హిట్ కొట్టిన ఈ అమ్మడు కొన్నాళ్ల పాటు సందడి చేసింది. అయితే టాలీవుడ్ లో ఈ అమ్మడికి స్టార్‌డమ్ దక్కలేదు. దాంతో కన్నడ సినిమాల వైపు అడుగులు వేసింది. టాలీవుడ్ లో దక్కని ఆఫర్లు మరియు స్టార్ డమ్ కన్నడ సినీ ఇండస్ట్రీలో ఈ అమ్మడికి దక్కింది. ఏడాదికి ఒకటి రెండు చొప్పున వరుసగా సినిమాలు చేస్తూ దశాబ్ద కాలం పాటు బిజీ బిజీగా కెరీర్ లో ముందుకు సాగుతూ వస్తోంది. ఈ ఏడాది కూడా ఈ అమ్మడు కన్నడంలో ఒకటి మరాఠి లో ఒక సినిమాను చేస్తుంది. సినిమాల ద్వారా తెలుగు ప్రేక్షకులకు దగ్గర కాలేక పోతున్న ఈ అమ్మడు సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలతో మాత్రం అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంది. వయసు పెరిగే కొద్ది అందంగా మారుతుంది అన్నట్లుగా ఈ అమ్మడి అందం పెరుగుతూనే ఉంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఈ ఫోటోలు నెవ్వర్ బిఫోర్ అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. క్లీవేజ్ షో అందాలను షేర్ చేసిన ఈ అమ్మడు నడుము నాభి అందాలను చూపిస్తూ కవ్విస్తోంది. ఇంతటి అందం ను టాలీవుడ్ మిస్ అయ్యిందా అంటూ తెలుగు నెటిజన్స్ ఈ అమ్మడి ఫోటోలకు కామెంట్స్ చేస్తున్నారు. ముందు ముందు అయినా ఈ అమ్మడికి తెలుగు లో ఆఫర్లు వస్తాయేమో చూడాలి. ప్రస్తుతానికి కన్నడం లో గ్యాప్ ఇవ్వకుండా సినిమాలు చేస్తున్న శాన్వీ కాస్త గట్టిగా ట్రై చేస్తే కచ్చితంగా టాలీవుడ్ లో కూడా ఆఫర్లు వస్తాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# అజిత్ కుమార్'గుడ్ బ్యాడ్ అగ్లీ' ఎలక్ట్రిఫైయింగ్ సెకండ్ లుక్ రిలీజ్




స్టార్ హీరో అజిత్ కుమార్‌తో భారతీయ చలనచిత్ర పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మకమైన నిర్మాణ సంస్థలలో ఒకటైన మైత్రీ మూవీ మేకర్స్ రూపొందిస్తున్న బిగ్గెస్ట్ ఎంటర్ టైనర్ 'గుడ్ బ్యాడ్ అగ్లీ'. ఈ తెలుగుతమిళ ద్విభాషా చిత్రానికి ఆదిక్ రవిచంద్రన్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ఫస్ట్ లుక్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ ఫ్యాన్స్ కి మరో బిగ్ సర్ ప్రైజ్ ఇచ్చారు. 'గుడ్ బ్యాడ్ అగ్లీ' సెకండ్ లుక్ ని రిలీజ్ చేశారు. అజిత్ బ్లాక్ షేడ్స్ ధరించి ప్రిజనర్ యూనిఫామ్ లో ఎలక్ట్రిఫైయింగ్ న్యూ అవతార్ లో కనిపించిన ఈ పవర్ ప్యాక్డ్ లుక్ అదిరిపోయింది. అజిత్ చేతిపై వున్న టాటూ, బ్యాక్ గ్రౌండ్ లో మ్యాసీవ్ గన్ ఫైరింగ్ స్టన్నింగ్ గా వున్నాయి. అందరినీ ఆకట్టుకున్న ఈ ఎలక్ట్రిఫైయింగ్ లుక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది.

# బుజ్జి'లో ప్రభాస్ పెద్దమ్మ.. ప్రసాద్ ఐమాక్స్ వద్ద సందడే సందడి!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కల్కి 2898 ఏడీ మూవీ.. రిలీజైన అన్ని సెంటర్లలో హిట్ టాక్ తో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. డైరెక్టర్ నాగ్ అశ్విన్ తెరకెక్కించిన ఆ సినిమా.. విజువల్స్, గ్రాఫిక్స్, అదిరిపోయే యాక్షన్ సీన్స్, ఎమోషన్స్ అలా అన్ని అంశాలతో సినీ ప్రేక్షకులను అలరిస్తోంది. ప్రభాస్ ఫ్యాన్స్ అయితే.. రిపీట్ మోడ్ లో సినిమా చూసేందుకు సిద్ధమైపోయారు. తమ ఫేవరెట్ హీరోకు అంత పెద్ద హిట్ ఇచ్చినందుకు కొనియాడుతున్నారు. అయితే సినిమాలో ప్రభాస్ యూజ్ చేసిన వెహికల్ బుజ్జి గురించి అందరికీ తెలిసిందే. మూవీ రిలీజ్ అయిన కొద్ది రోజుల ముందు రామోజీ ఫిల్మ్ సిటీలో ప్రభాస్.. రయ్ రయ్ అంటూ రైడ్ చేసుకుని వచ్చి రివీల్ చేశారు. ఆ తర్వాత ఆ వాహనాన్ని పలువురు ప్రముఖులు డ్రైవ్ చేసి సందడి చేశారు. ప్రమోషన్స్ లో భాగంగా దేశంలోని వివిధ నగరాల్లో తిప్పారు కల్కి మేకర్స్. ఇప్పుడు సినిమా రిలీజ్ సందర్భంగా హైదరాబాద్ తీసుకొచ్చేశారు. హైదరాబాద్ లోని ప్రముఖ ప్రసాద్ ఐమాక్స్ ముందు ఇప్పుడు బుజ్జి ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. ఫ్యాన్స్ సెల్ఫీలు దిగుతూ సందడి చేస్తున్నారు. తాజాగా ప్రభాస్ పెద్దమ్మ, స్వర్గీయ కృష్ణంరాజు సతీమణి శ్యామల దేవి బుజ్జి వెహికల్ లో కూర్చుని ఫ్యాన్స్ లో జోష్ నింపారు. కెమెరాలను క్లిక్ మనిపించారు. అభిమానులకు అభివాదం చేశారు. ప్రస్తుతం అందుకు సంబంధించిన పిక్స్ వైరల్ గా మారాయి. అయితే శ్యామల దేవి కల్కి రివ్యూ కూడా ఇచ్చారు. ప్రసాద్ ఐమాక్స్ లో సినిమాను వీక్షించిన ఆమె.. మీడియాతో మాట్లాడారు. ప్రభాస్ ఫ్యాన్స్ కు ఇది పెద్ద పండుగ అని తెలిపారు. 1000 పెద్ద పండుగలను కలిపితే కల్కి పండగ అని చెప్పారు. సినిమా హిట్ చేసిన ప్రతి ఒక్కరికీ, అందరి హీరోల అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. పవన్ కళ్యాణ్ అభిమానులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. విజువల్స్ చాలా బాగున్నాయని, వేరే లెవల్ లో సినిమా రూపొందించారని ప్రశంసించారు. కల్కి సినిమా చూసిన తర్వాత మాటలు ల్లేవు అంటూ ఫ్యాన్స్ లో మరింత జోష్ నింపారు శ్యామల దేవి. తెర మీద ప్రభాస్ ను చూస్తుంటే.. 1000 రెబల్ స్టార్స్ తో సమానమైన ఒక్క రెబల్ స్టార్ ను చూసినట్లుందని తెలిపారు. అయితే సినిమాలో ప్రభాస్ తన కటౌట్ కు తగ్గ పాత్రలో ఒదిగిపోయారని నెటిజన్లు చెబుతున్నారు. అశ్వత్థామ పాత్రలో అమితాబ్ తో యాక్షన్ సీక్వెన్స్ లో డార్లింగ్ అదరగొట్టేశారని అంటున్నారు. మరి కల్కి 2898 ఏడీ సినిమాను మీరు చూశారా? లేదా?



2024 లో గ్రాండ్ సక్సెస్ తో ఎంట్రీ ఇచ్చింది కన్నడ బ్యూటీ ఆషికా రంగనాధ్. అమ్మడికి ఏడాది ఆరంభం లోనే 'నా సామి రంగ' రూపంలో మంచి కమర్శియల్ సక్సెస్ దక్కిన సంగతి తెలిసిందే. అప్పటికే 'అమిగోస్' తో బ్యూటీ ఫుల్ గాళ్ల్ గా మంచి ఇమేజ్ సంపాదించుకున్న కన్నడ బ్యూటీకి రెండవ సినిమా విజయం మంచి బూస్టింగ్ లా కలిసొచ్చింది. దీంతో ఏకంగా మెగాస్టార్ చిరంజీవి సినిమాకే ప్రమోట్ అయింది. ఆయన హీరోగా నటిస్తోన్న 'విశ్వంభర'లో ఛాన్స్ అందుకుంది. 'సామిరంగ' విజయం చూసే చిరు కూడా అవకాశం కల్పించారు. చిరు-నాగ్ ల స్నేహం కూడా ఇక్కడ కన్నడ బ్యూటీకి కలిసొచ్చిన అంశం. ఇవిగాక శాండిల్ వుడ్ లోనూ కొన్ని సినిమాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా అమ్మడు ఓ కోలీవుడ్ హిట్ సినిమా సీక్వెల్ లో భాగమైంది. కార్తీ సరసన సర్దార్ -2లో నాయికగా ఎంపిక చేసారు. ఇంతవరకూ అమ్మడికి స్పై యాక్షన్ థ్రిల్లర్ లో నటించే ఛాన్స్ రాలేదు. కమర్శియల్ చిత్రాల్లోనే నటించింది. తొలిసారి యాక్షన్ స్కోప్ ఉన్న చిత్రంలో ఛాన్స్ రావడంతో అమ్మడి ఆనందానికి అవధుల్లేవ్. నటిగా ఆమెలో కొత్త కోణాన్ని బయటకు తెచ్చే సినిమా అవుతుందని చెప్పొచ్చు. హీరోల సరసన రొమాంటిక్ పాత్రలకు పక్కా హీరోయిన్ అనే ఇమేజ్ ఆషికా పై ఉంది. నేచురల్ పెర్ఫార్మర్ గానూ పేరుంది. కానీ యాక్షన్ చిత్రాలకు ఈ రెండు పనికిరావు. A తానో యూనిక్ నటిగా నిరూపించుకోవాలి. ఛాన్స్ కళ్ల ముందుంది. మరి ఎంతవరకూ ఉపయోగించు కుంటుందో చూడాలి. ఈ చిత్రానికి పి.ఎస్ మిత్రన్ దర్శకత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే. `సర్దార్` భారీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. తెలుగులో యావరేజ్ గా ఆడినా.. ఈసినిమాకి ప్రత్యేకమైన అభిమానులున్నారు. తమిళనాడు లో మాత్రం బాక్సాఫీస్ ని షేక్ చేసిన చిత్రంగా నిలిచింది. ఆ నమ్మకంతోనే సీక్వెల్ ని తెరపైకి తెచ్చారు.

# స్పై థ్రిల్లర్ లో ఆషికా మెరుపులు!

# ఆస్కార్ కమిటీలో రాజమౌళి దంపతులు



తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి. 'ఆర్ఆర్ఆర్'తో తెలుగు సినిమాను ఆస్కార్ స్థాయికి తీసుకెళ్లారాయన. దర్శకుడిగా రాజమౌళి సాధించిన ఘనత అసామాన్యం. ఇప్పుడు ఆయనతోపాటు ఆయన సతీమణి రమా రాజమౌళి కూడా ఓ ఘనతను సాధించారు. ప్రతిష్టాత్మక ఆస్కార్ అకాడమీలో చేరేందుకు ఈ జంటకు ఆహ్వానం అందింది. దర్శకుల కేటగిరిలో రాజమౌళి, కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా రమా రాజమౌళి ఈ గౌరవం దక్కించుకున్నారు. ఈ ఏడాది 57 దేశాలనుంచి 487మందికి ఆస్కార్ అకాడమీ ఆహ్వానాలు పంపగా, మన దేశం నుంచి ఈ జంటతో పాటు షబానా ఆజ్మి, రితేశ్ సిద్వానీ, రవివర్మన్ తదితరులు ఈ అహ్వానం అందుకున్నవారిలో ఉన్నారు. ఈ విషయాన్ని ఆస్కార్ అకాడమి తెలియజేస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రపంచవ్యాప్తంగా ప్రతిభావంతులైన కళాకారులకు ఆహ్వానం పలకడం పట్ల అకాడమి ఆనందం వెలిబుచ్చింది. ఇప్పటికే ఈ గౌరవాన్ని దక్కించుకున్నవారిలో తారక్, రామ్‌చరణ్, సంగీత దర్శకుడు కీరవాణి, చాయాగ్రహకుడు సెంథిల్‌కుమార్ ఉన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.